17 వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 26 నవంబర్ 2023
పేజీలు : 13

# పాల మల్లారెడ్డి ఓటమి ఖాయం




- రోజురోజుకు తగ్గుతున్న మల్లారెడ్డి గ్రాఫ్
- మంత్రి మల్లారెడ్డి ఓటమి నిజమే
- ప్రజాదారణ పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- ఎన్ని కోట్లు పెట్టిన మంత్రి మల్లారెడ్డి ఓటమి ఖాయమే

3 లో



## బీజేపీని గెలిపించండి

# బీసీ సీఎంను చేస్తాం

- బీఆర్ఎస్ కాంగ్రెస్‌ల డీఎన్ఏ ఒక్కటే
- కాంగ్రెస్ పార్టీలో గెలిచి మంత్రి పదవి పొందారు
- దళితబంధు బీఆర్ఎస్ బంధు వర్గంగా మారింది
- ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేస్తాం
- 30 ఏళ్ల మాదిగ బిడ్డ ఆవేదన అర్థం చేసుకున్నాం
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్లే
- బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలి
- తుక్కుగూడ విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు



విజయ సంకల్ప సభలో మాట్లాడుతూన్న ప్రధాని మోడీ



మహేశ్వరం మేజర్ న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ ఒక్కటేనని బయటకి ఒకరికి ఒకరు పెట్టు కుంటూ లోపట కలిసి ఉంటున్నారని ఆ పార్టీలను నమ్మవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు శనివారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ విజయ సంకల్ప సభలో కెసిఆర్ ఆరంభం కాంగ్రెస్ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడున తర్వాత కాంగ్రెస్ పార్టీతోనే మూలాక తాయారని ప్రధాని అన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ బీజేపీపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి కెసిఆర్ మద్దతు పలికారని పేర్కొన్నారు. చరిత్రలో ఒక గిరిజన మహిళలను రాష్ట్రపతిగా ఎంపిక చేశామని, దానికి వ్యతిరేకంగా కేసీఆర్ పని చేశారని ఆరోపించారు. జిహెచ్ఎంసి హుజూరాబాద్ దుబ్బాక ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటు వేశారని అన్నారు ప్రజల విశ్వాసముతో ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీలో గెలిచే బీఆర్ఎస్ లో మంత్రి పదవులు పొందారని తెలంగాణలో కాంగ్రెస్‌కుఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే అని టిఆర్ఎస్ను ఓడించాలంటే బిజెపినీ భారీ మెజార్టీతో గెలిపించాలని మిగతా 2లో

## మార్పు కావాలి..

# కాంగ్రెస్ రావాలి..

- బిజెపికి ఓటు వేస్తే మురిగిపోతుంది
- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయిస్తా
- టిపిసిసి అధ్యక్షుడు. రేవంత్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 25 : బిజెపికి ఓటు వేస్తే మురిగిపోతుందని అది మూసిలో వేసినట్టేనని బిజెపికి వేసిన ప్రతి ఓటు బిఆర్ఎస్ కు లాభం చేకూరుతుందని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల కోట్లు కొల్లగొట్టారని.. 10 వేల ఎకరాల భూములు లాక్కున్నారని వీటిపై విచారణ జరిపిస్తామన్నారు. మిగతా 2లో



## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే..

# ప్రజలకు కష్టాలే

- ఆదిభట్ల మున్సిపాలిటీలో మంచి రెడ్డికి బ్రహ్మారథం
- 85 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి
- 18 కోట్ల నిధులతో నీటి సమస్య పరిష్కారం
- అభివృద్ధికి మారుపేరు.. మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కారు గుర్తుకు ఓటేసి.. మంచిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



మిగతా 2లో

ఇబ్రహీంపట్నం, యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 25)కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే.. ప్రజలకు కష్టాలు తప్పవని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

# అభివృద్ధి మంత్రం..... గ్యారంటీ తంత్రం

- తాండూరులో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం
- మరి ఓటర్ల తీర్పు ఎవరికో...?




తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్25)ః పోలింగ్ కు ఐదు రోజుల గడువు ఉండగా అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ఉదృతం చేశాయి. 10 ఏళ్ల లో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రచార అస్త్రంగా వాడుకుంటూ బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళుతున్నారం. ఇక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. "**బిఆర్ఎస్ అభివృద్ధి మంత్రం** "..... అధికార బీఆర్ఎస్ పార్టీ గడిచిన పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. మిగతా 3లో

# బీజేపీని గెలిపించండి బీసీ సీఎంను చేస్తాం





**మొదటిపేజీ తరువాయి...** గెలుపునిచ్చారు.కాంగ్రెస్ బిఆర్ఎస్ నాణేనికి బొమ్మబొరుసు లాంటివని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నేత సీతారాం బీసి నేతలను అవమానించారని,దశాబ్ధాల నుంచి బీసీలకు అన్యాయం జరుగుతునే ఉందాని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి మోడీ సంకల్పమని మీకు నేను గ్యారంటి ఇస్తున్నని తెలిపారు.ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల జేబులు నింపుకున్నారని అన్నారు.హైదరాబాద్ చుట్టు రీజినల్ రింగ్ రోడ్డును తీసుకోస్తున్నమని అన్నారు.23 రాష్ట్ర ప్రయోజనల కోసం నిర్ణయం తీసుకున్నామని , నాగాపూర్ -విజయవాడ 400 కిలో మీటర్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రిజినల్ రింగ్ రోడ్డును సంగారెడ్డి, తూప్రాన్,చౌటుప్పల్ అమన్‌గల్,శంకర్‌పల్లి లతో అనుసంధానం చేశామని, వేగవంతమైన ప్రయాణానికి వందే భారత్ రైళ్లును ప్రారంభించామని ,సీఎం కిసాన్ యోజన కింద ఎకరానికి ఏడాదికి 6 వేల రూపాయాలు అందిస్తున్నామని సబ్సీడిపై ఫర్టిలైజర్ సరాఫరా చేస్తున్నామని తెలిపారు.మహిళ అభ్యున్నతికి పాటు పడుతున్నామని, నారీ స్వశక్తి ద్వారా కోట్లది మంది మహిళాలకు న్యాయ చేస్తున్నామని అన్నారు.తెలంగాణలో నిజాం సుల్తాన్‌కు చోటు లేదని మోడీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్, శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్ యాదవ్, రాజేంద్ర నగర్ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం పట్నం అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, షాద్‌నగర్ అభ్యర్థి అందె బాబయ్య,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తూళ్ల వీరేందర్‌గౌడ్,కొప్ప భాష, కడారి జంగయ్య యాదవ్, పాపయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి..



**మొదటిపేజీ తరువాయి...** పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎలాగో కట్టివ్వలేదని ఆయన కోసం చర్లపల్లి జైల్లో సిద్ధం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏం జరిగిందని ప్రశ్నించే వారు ఓసారి ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగ్రామమైన చింతమడకలో బడి, గుడి, వాటర్ ట్యాంకు రోడ్డు రవాణా వేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే అని గుర్తు చేసుకోవాలన్నారు. కెసిఆర్ కుమారుడు కేటీఆర్ నేర్చుకున్న కంప్యూటర్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. మెదక్ జిల్లాలో సోనియాగాంధీ పరిశ్రమలు తీసుకొచ్చి అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమదేనన్నారు. అందుకోసమే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వచ్చిందన్నారు. దళిత గిరిజనులకు అసైన్ పట్టాలు ఇచ్చి వారి అభివృాఎద్ధికి ఎంతగానో కృాఎషి చేసిందన్నారు. నిధులు నీళ్లు నియామకాలపై ఏర్పడ్డ తెలంగాణలో కెసిఆర్ పాలన వెనుకబాటుకు కారణమైందన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికాక పాలమూరు జిల్లాలో ఇంకా వలసలు ఆగలేదన్నారు. ఆ జిల్లా నిన్నుఎంపీ గాచేసిన అక్కడి ప్రజల బతుకులు మారలేదని ఎద్దేవా చేశారు. జిల్లాపై కనికరం చూపకుండాఅభివృాఎద్ధి చేయకుండా ఉత్త మాటలతో కాలం వెళ్లదీశారని కెసిఆర్ ని ఉద్దేశించి రేవంతన్నారు. విద్యార్థుల కోసం కేజీ టు పీజీ, 100 పడకల ఆసుపత్రి ముస్లిం, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ల అమలు హామీగానే మిగిలిపోయింది అన్నారు. నమ్మించి నట్టేట ముంచే ముఖ్యమంత్రి కావాలా పేదలను ఆదరించే ఇందిరమ్మ రాజ్యం కావాలా ప్రజలు తేల్చుకోవాలన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరు కలిసి ఎన్నికల కమిషన్ నుంచి రైతుబంధుకు అనుమతి పొందారని మరి దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందుకు అనుమతి పొందలేదని ఆయన ప్రశ్నించారు, ఎలక్షన్ కమిషన్ నుండి ఈ పథకాల కోసం అనుమతి పొందాలని లేకుంటే అన్ని మండల కేంద్రాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే జనవరి నెలలో ఆగి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15000 చొప్పున రైతుబంధు తాము ఇచ్చే వారం అన్నారు. హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మైనార్టీ బందు కోసం ఎందుకు మాట్లాడడం లేదని మైనార్టీలకు అన్యాయం చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు గ్రామాలకు రాకుండా వారిని అడ్డుకోవాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నా సొంత గడ్డ అని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవాలని కసిరెడ్డి నారాయణరెడ్డిని 25 వేల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కోరారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనివార్య కారణాలవల్ల షాద్నగర్. ఇబ్రహీంపట్నం.బహిరంగ సభకు వెళ్లలేదని వీర్లపల్లి శంకర. మల్ రెడ్డి రంగారెడ్డి లను.గెలిపించాలని ఈ సభా వేదికగా కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి చెప్పారు. మోదీ కేడి ఇద్దరు ఒక్కటేనని బిఆర్ఎస్ కు వేసిన ఓటు బిజెపికి చేరుతుందన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని ప్రజలతో నినాదాలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మంత్రి సుధాకర్, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచందర్ రెడ్డి, ఎంపీ షకిల్ అహ్మద్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు మాణిక్ రావు ఠాక్రే, పివీ మోహన్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, మల్లు రవి, బాలాజీ సింగ్ తదితరుల పాల్గొన్నారు.

## హెలికాప్టర్ సిగ్నల్ వ్యవస్థలోపంతోనే రేవంత్‌రెడ్డి రాలేదు

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : షాద్‌నగర్‌లో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగసభలో పాల్గొనాల్సిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హెలికాప్టర్ సిగ్నల్ వ్యవస్థలోపంతోనే రాలేకపోయారని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. పట్టణంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. పట్టణంలో 50వేల మందితో భారీ సభను నిర్వహించామన్నారు. సిగ్నల్‌వ్యవస్థకు ప్రభుత్వం అనుమతించలేదని, ఇక ప్రభుత్వం తమ సభకు సాయంత్రం 4గంటల వరకు మాత్రమే సమయం ఇచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డికి ఆమన్‌గల్‌లో సభ ఉండడంవల్ల రాలేకపోయారని, ఇబ్రహీంపట్నంతోపాటు షాద్‌నగర్ సభల్లో పాల్గొనలేకపోయారని, హాజరవ్వాల్సిన రేవంత్‌రెడ్డి హెలికాప్టర్ సిగ్నల్‌సాంకేతిక సమస్య కారణంగా రాలేకపోవడం విచారకరమన్నారు. కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌ఆరు గ్యారంటీ పథకాలను వివరించి చేతి గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల, నందిగామ ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, బాల్‌రాజ్‌గౌడ్, బాల్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, పల్లె ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. ప్రజలకు కష్టాలే





**మొదటిపేజీ తరువాయి...** శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో రాందాస్ పల్లి. మలిషెట్టి గూడ . చింతపల్లిగూడెం. మంగళపల్లి. మంగళపల్లి పటేల్ గూడ. సాహెబ్ గూడ. బొంగులూరు. ఆదిభట్లలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. హైదరాబాదు అతి దగ్గరగా ఉన్న ఆదిభట్ల మున్సిపాలిటీ. మున్సిపాలిటీ అభివృాఎద్ధి కోసం 85 కోట్ల నిధులతో అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి వార్డులో సిసి రోడ్లు. అండర్ డ్రైనేజ్ పనులు. రోడ్ల విస్తరణ కోసం పనులు చేపట్టినట్టు తెలిపారు. 18 కోట్ల నిధులతో మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు సమస్యను పరిష్కరించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఏదైనా మున్సిపాలిటీ ఆర్థికంగా అభివృాఎద్ధి చెందిందంటే అది ఒక్క ఆదిపట్ల మున్సిపాలిటీ అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఆదిభట్లలో అనేక కంపెనీలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ ప్రజలు. నిరుద్యోగులు వందలాది మంది కంపెనీలలో ఉద్యోగం చేస్తున్నారని ఎమ్మెల్యే మాట్లాడారు. అభివృాఎద్ధికి మారుపేరుగా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ప్రజలందరూ గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలను నమ్మొద్దని చెప్పారు. పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. 400కే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అమలు చేస్తుందన్నారు. ఎం కె ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి 6.600 వేలు ఉద్యోగాలు కల్పించిన ఘనత మంచిరెడ్డిది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోరే కళ్ళమ్మ జంగయ్య. కౌన్సిలర్లు నారని మౌనిక సుధాకర్. కొప్పు కృాఎష్ణంరాజు. పల్లె గోపాల్ గౌడ్. పైల్ల నిహారిక తిరుమలరెడ్డి. రేణుక సదానంద గౌడ్. దర్శన్ గౌడు. జ్ఞానేశ్వర్. మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శి కొప్పు జంగయ్య. పొట్టి శ్రీకాంత్ . తదితరులు పాల్గొన్నారు.

## పతుల కోసం సతుల ప్రచారం

▶▶ ఫలించేనా వీరి ప్రయత్నం ▶▶ గరీబోళ్ల నాయకుడు ఒక్క అవకాశం ఇయ్యండి అని ఒకరు ▶▶ మూడోసారి అవకాశం ఇవ్వండి అని మరొకరు ▶▶ పదవి లేక చాలా కాలం అయ్యింది పార్టీలు మారుతుండు అవకాశం ఇవ్వండి

మొయినాబాద్ మేజర్ న్యూస్... రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచార పర్వాలు జోరందుకున్నాయి పతుల కోసం సతులు చేవెళ్ల నియోజకవర్గ ప్రజల ఆదరణ పొందేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు భర్తలు ఒక మండలంలో ప్రచారంలో ఒరెత్తిస్తుంటే భార్యలు మరొక మండలంలో గడపగడప ప్రచారం చేస్తూ అమ్మ లెక్కలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తన భర్తను గెలిపించాలని ప్రజల కోసం జీవితాన్ని పణంగా పెట్టి గరీబోళ్ల భూములు ఇళ్ల స్థలాల కోసం జైలు జీవితాన్ని గడిపి వచ్చిన గరీబోళ్ల నాయకుడు చెయ్యి గుర్తుకు ఓటు వేసి నా భర్తను గెలిపిస్తే మన గరీబోళ్ల బ్రతుకులు మారుస్తాడని ఒకరు గడపగడప ప్రచారం సాగిస్తున్నారు.మరొకరు నా భర్త కాంగ్రెస్ పార్టీలో గెలిచి నియోజకవర్గ అభివృాఎద్ధి కొరకు టిఆర్ఎస్ పార్టీలో చేరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృాఎద్ధి చేశాడని మూడవసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తారని కారు గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని మరొకరు ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు.మరొకరు నా భర్త ఒకసారి జిల్లా చైర్మన్ గాను ఒకసారి ఎమ్మెల్యే గాను నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటి నుండి ఇప్పటివరకు పదవులు లేక పార్టీలు మారుతున్నాడని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పార్టీలు మారుతున్నాడు తప్ప పార్టీలపై ప్రేమతో కాదని తెలుపుతూ కమలం గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని మరొకరు ప్రచారం సాగిస్తున్నారు చేవెళ్ల నియోజకవర్గం మొదట నుంచి కాంగ్రెసు కు కంచుకోట తెలంగాణ ఉద్యమం తర్వాత కంచుకోటకు బీటలు భారీ ఆ కంచుకోటను గులాబీ దళం కబ్జా చేసింది నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమంటూ ప్రచారం సాగిస్తున్నారు కానీ హైదరాబాద్ కు కూత వేటు ధరలో ఉన్న చేవెళ్ల నియోజకవర్గం అభివృాఎద్ధికి నోచుకోలేక బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి నిత్యం రక్తమోడుతూ పాలకులను ప్రశ్నిస్తుంటే చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తరఫున గా గెలిచి చేవెళ్ల చెల్లమ్మగా పేరుగాంచిన సబితా ఇంద్రారెడ్డి ఈసారి మంత్రి పదవులు చేపడుతున్న గాని నియోజకవర్గ అభివృాఎద్ధికి ఆమడ దూరంలో ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు మరి చేవెళ్ల ప్రజలు ప్రగతి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీకి పట్టం కడతారా లేక ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీకి పట్టం కడతారా అధికార దాహంతో అలమటిస్తూ పదే పదే పార్టీలు మారుతున్న నాయకుడికి పట్టం కడతారా చేవెళ్ల నియోజకవర్గం లో విచిత్రమైన ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి మరి అదృాఎష్టం ఎవరిని వరిస్తుందో ఏ పార్టీ అభ్యర్థి భార్య ప్రచారం ప్రభావం చూపిస్తుందో డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సిందే

# పాల మల్లారెడ్డి ఓటమి ఖాయం

**● రోజురోజుకు తగ్గుతున్న మల్లారెడ్డి గ్రాఫ్ ● మంత్రి మల్లారెడ్డి ఓటమి నిజమే ● ప్రజాదారణ పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ● ఎన్ని కోట్లు పెట్టిన మంత్రి మల్లారెడ్డి ఓటమి ఖాయమే**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25):** తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ సభలు, సమావేశాలు నిర్వహించినా సూపర్ సక్సెస్. కొన్ని సభల్లో అయితే ఇసుకేస్తే రాలనంతగా నాయకులు, కార్యకర్తలతో పాటు జనం హాజరయ్యేవారు. అన్ని సభలు జన ప్రభంజనంతో సూపర్ హిట్ అయ్యేవి.కానీ గతంలో మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి పరిధిలో జరిగిన ఆత్మీయ సభ మాత్రం ఆ పార్టీకి భయకంపితుల్ని చేసింది. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుంటే సభకు హాజరైన వారు నిశ్శబ్దంగా ఆయన ప్రసంగాన్ని వింటారు. ఆయన ప్రసంగం అయిపోయి సీఎం కేసీఆర్ అభివాదం చేస్తూ విజయ సూచిక చెప్పి సభా ప్రాంగణం నుండి వెనుదిరిగాకే సభకు హాజరైన వారు వెనుదిరగడం పరిపాటి. కానీ మేడ్చల్ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిసస్తుంటే వెలుదిరిగి వెళ్లిపోయారు. ఇలా సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుంటే సభకు హాజరైన వారు వెనుదిరగడం బీఆర్ఎస్ ఆవిర్భావం నుండి ఇదే మొదటి సారి అని ఇది రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఓటమికి సంకేతాలు అని ఇక్కడి జనం గుసగుసలు పెడుతు న్నారు. చరిత్రలోనే తొలిసారిగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు జరిగిన సభలో ఏనాడు కేసీఆర్ సారు ప్రసంగిస్తుంటే సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు సభా ప్రాంగణాన్ని వదిలివెళ్లిన దాఖలాలు లేవు. సీఎం కేసీఆర్ సభ అంటేనే ప్రత్యర్థులపై పంచుల పేలుతాయని, తెలంగాణ యాస, భాష, వ్యంగ్యాస్త్రాలతో ఫుల్ మజా ఉంటుందని దేశ వ్యాప్తంగా టాక్. కానీ మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం సారు ప్రసంగిస్తుంటే వెళ్లిపోవడంతో సభా ప్రాంగణం గతంలో ఖాళీ చైర్లతో ఖాళీగా దర్శనమిచ్చింది. ఖాళీ చైర్ల దర్శనం అభ్యర్థి రిజల్ట్ పై కచ్చితంగా ప్రభావం చూపుతుందని ఇది ఓటమికి సంకేతమని సర్వత్రా చర్చించుకుంటున్నారు.



**రోజురోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్:**

కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతోంది. ఆ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పట్ల సానుకూల వాతావరణం కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో చేరికలతో కాంగ్రెస్లో ఉత్సాహం నెలకొనగా ఇక్కడ బరిలో నిలిచేందుకు సర్వం సిద్ధం చేసుకున్న సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ లాంటి వారు కాంగ్రెస్కు మద్దతు పలకడం, బీఆర్ఎస్ పార్టీకి మైనార్టీలు, కార్పొరేటు దూరం కావడం వంటి అన్ని అంశాలు స్థానికంగా బీఆర్ఎస్ విజయానికి ప్రతిబంధకాలుగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మంత్రి మల్లారెడ్డి అనుచరుల అరాచకాల నేపథ్యంలో ప్రజల్లోనూ ఆయనపై వ్యతిరేకతపెరగడం, మంత్రి మల్లారెడ్డి పదవీకాలంలో ఉన్న ప్రధాన నాయకులు, నేతలు, వారి అనుచరులందరిపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో పాటు ఈ సారి మేడ్చల్ నియోజక వర్గంలో ప్రత్యామ్నాయం కోరుకోవడం తో మల్లారెడ్డి ఓటమి తప్పదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తవుతోంది. మల్లారెడ్డికి తిరుగులేదనుకున్న సమయంలో అనూహ్యంగా సొంత పార్టీలో వ్యతిరేకత రావడం, ప్రజల్లోనూ అసంతృప్తి చెలరేగడంతో ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.




తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సిట్టింగులకు అధిక ప్రాధాన్యమిచ్చి వారికే టికెట్లు కేటాయించారు. పెద్ద సారు ఇచ్చిన మాట మీద నమ్మకంతో మేడ్చల్ తో పాటు మేడ్చల్, మల్కాజ్గిరి, కంటోన్మెంట్ల పరిధిలో ఉన్న అభ్యర్థులను గెలిపించి గిఫ్టుగా ఇస్తానని చెప్పుకుంటున్న చామకూర మల్లారెడ్డి చెప్పిన పరిస్థితి తన సొంత నియోజకవర్గమైన మేడ్చల్ లోనే గెలవడం కష్టంగా కనిపిస్తుందని పలువురు స్వంత పార్టీ నాయకులే చెప్పుకోవడం విడ్డూరం. బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థిగా చామకూర మల్లారెడ్డి పేరు ప్రతిపాదించిన నాటి నుంచి ఆయన చేసే పనుల వల్ల రోజు రోజుకు బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతుంది. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి చేసిన పలు తప్పిదాల వల్ల రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ ఓటమికి సంకేతాలేనా అంటూ సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి గ్రాఫ్ పడిపోతుందని ఇంటెలిజెన్స్ నివేదికలు వెల్లడిస్తున్న నేపథ్యంలో పార్టీ పెద్దలు దిద్దుబాటు చర్యలు తీసుకుంటారా లేదా...? ఎవరి ఖర్మ...! వారిదే అంటూ వదిలేస్తారా వేచి చూడాల్సిందే.

## మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

● ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి
● ప్రచారంలో పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 25): మేడ్చల్ బి.ఆర్.ఏస్ అభ్యర్థి చమకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు.మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా 25వ డివిజన్ పరిదిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొన్నారు.

**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY**
**H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal,**
**Ranga Reddy District – 509321,Telangana**
Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
*Name of Constituency: **83 - KALWAKURTHY**
**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w. 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.06.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

# అభివృద్ధి మంత్రం... గ్యారంటీ తంత్రం



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, ఉచిత విద్యుత్, రైతుబంధు,రైతు బీమా, ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మొదలైన పథకాలతో పాటు జిల్లాలలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పైలట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని,ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో సాగునీరు, రిజర్వాయర్ నిర్మాణం, మోడల్ స్కూల్, కస్తూరిబాయి, మైనార్టీ గురుకులలు పాఠశాలల ఏర్పాటు, రైతు వేదికలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీల ఏర్పాట్లు, జాతీయ రహదారుల విస్తరణ అభివృద్ధి పథకాలను బూతు కమిటీల ద్వారా గడపగడప తిరుగుతూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

★ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ తంత్రం....

కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారంలోకి వస్తే ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను చేస్తామని హామీ ఇస్తూ ఇంటింటా గడపగడప ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన పోవాలని సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని తాండూరు నియోజకవర్గ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు,మహాలక్ష్మి చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి,రైతు భరోసా పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటు అడుగుతున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటూ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని సిరిగిరి పెట్, కోట బాస్ పల్లి, గౌతాపూర్, ఐ నెల్లి గ్రామాలలో ఇటు కాంగ్రెస్ అటు బి ఆర్ఎస్ పార్టీ గ్రామాల ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.డిసెంబర్ మూడున ఓటర్ల తీర్పుకు వేచి చూడాల్సిందే.



**FORMAT C-1**
(for candidate to publish in Newspapers, TV)
**Declaration about criminal cases**

(As per the judgment dated 25th september, 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 536 of 2011 (Public interest Foundation & Drs. Vs. Union of India & Anr.)
**Name and address of Candidate : KORANI SAYANNA RATNAM S/o Late KORANI SAYANNA**
H.No.4-90, Kethireddypally Village, Moinabad Mandal, RangaReddy District, Telangana State.
**Name of Political Party : BHARATIYA JANATA PARTY (BJP)**
Name of Election: **Legislative Assembly Elections (MLA)**
Name of the State : **Telangana**
*Name of Constituency: **CHEVELLA (53)**
**I, KORANI SAYANNA RATNAM** a candidate for the above mentioned election, declare for public information the following in details about my criminal antecedents:

| S. No. | (A) Pending Criminal Cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|
| | Name of Court case No & status of the case(s) | Section of the Acts concerned & brief Description of offence(s) | Name of court &date (s) of order(s) | Description of offence(s) &punishment Imposed. | Maximum punishment Imposed. |
| 1 | OMCA NO 27/2013 1ST CIVIL JUDGE JD Dharmabad, Nanded District, Maharashtra. | 353,324,332,336, 337,323,504,506, 109 AND 34IPC Allegation that the accused, along with others with common intention abused in filthy words (in telugu and english to police person duty) | Nil | Nil | Nil |

# టీఆర్ఎస్‌ది అసమర్థ పాలన - ప్రకాష్‌గౌడ్‌ది చేతగాని తనం : తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : గజ్వేల్, సిద్ధిపేట నియోజకవర్గాలకు వందల కోట్లు ఇచ్చి రాజేంద్రనగర్ నియోజకవర్గానికి పది కోట్లు ఇవ్వకపోవడం దారుణమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి శనివారం నియోజకవర్గంలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిధులన్ని మోదీ సర్కార్ ఇస్తుంటే తామే పనులు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ పార్టీ గొప్పలు చెప్పుకుంటుందని మండిపడ్డారు. అపార్టుమెంట్‌ల ఫ్యామిలీ మీటింగ్స్‌లో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలన వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఐటీ హబ్‌లు, ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అనుకున్న స్థాయిలో డెవలెప్‌మెంట్ కాకపోవడానికి పాలకులకు ముందు చూపు లేకపోవడమేనని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలులో ఉన్నప్పటికీ అధికార పక్షం కమీషన్లకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యాంగా నిర్మాణాలకు అనుమతి ఇస్తుండటంతో రోడ్ల విస్తరణ ఆగిపోయి ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి ఎన్నికల్లో తనకు అవకాశమిచ్చి తనను అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# అక్రమంగా మద్యం తరలించేవారిపై కఠినచర్యలు తప్పవు

**-మాడ్గుల మండలంలో ఎక్సైజ్‌శాఖ అధికారుల తనిఖీల్లో రూ. 1,39,700ల విలువైన మద్యం పట్టివేత, కారు సీజ్, కేసు నమోదు**

**-అక్రమంగా మద్యం కలిగివున్నా, క్రయ విక్రయాలకు పాల్పడ్డా చట్టరీత్యా కఠినచర్యలు : ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాధ్ చౌహాన్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తరలించేవారితో పాటు, పరిమితికి మించి కలిగిఉన్నా, క్రయ విక్రయాలకు పాల్పడేవారిపై ఎక్సైజ్‌శాఖ కఠినవైఖరి అవలంభిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.బద్యానాథ్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఎక్సైజ్‌శాఖ కంట్రోల్‌రూంకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సి.ఐలు శ్రీనివాస్, సుభాష్,లతో కలిసి ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్‌కు చెందిన తనతో పాటు ఇద్దరు ఎస్.ఐలు, సిబ్బంది మాడ్గుల మండల రహదారిలో సోదాలు నిర్వహిస్తుండగా మాడ్గుల - నల్లవారిపల్లి రహదారిలో అనుమానస్పదంగా వెళ్తున్న టిఎస్12ఇబి 3184 నంబర్ గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో ఎమ్.సి బ్రాండ్‌కు చెందిన180 ఎం.ఎల్ 15.36 కార్టన్లు గుర్తించడం జరిగిందని ఇట్టి మద్యం సుమారుగా 127 లీటర్లు ఉండగా దాని విలువ ఒక లక్షా 39వేల 700 రూపాయలు ఉంటుందని సి.ఐ వివరించారు. కారులో అక్రమంగా మద్యం తరలింపుకు పాల్పడుతున్న వరికుప్పల వెంకటేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అధుపులోకి తీసుకోవడంతో పాటు మద్యంను, కారును సీజ్ చేసినట్లు సి.ఐ



బద్యానాధ్ చౌహాన్ వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఎస్.ఐలు యాదయ్య, స్వప్న, సిబ్బంది దశరథ్, సురేష్, లోక్యానాయక్, బాబు, రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ బద్యానాధ్ చౌహాన్ తెలిపారు.

# మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**-ముస్లిం మైనార్టీల పేదరికానికి కారణం 60 ఏండ్ల కాంగ్రెస్,బిజెపి పాలనే..! -చేసేదే చెబుతా..చెప్పింది చేస్తా :ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):నాకు జూటా మాటలు రావు.. నేను చేసేదే చెబుతా.. చెప్పింది చేస్తానని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సులేమాన్ నగర్, శా పురం డివిజన్లలో రోడ్ షో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ.. కారు గుర్తుపై ఓటు వేసి అనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ...భారాస ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా మైనార్టీల అభ్యున్నతికి కృషిచేసిందన్నారు.మైనారిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు.టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు.పదేళ్ల పాలనలో సులేమాన్ నగర్,శా పురం డివిజన్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తుచేశారు.ప్రజలు మూడుసార్లు అవకాశం కల్పిస్తే 60 ఏళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపామన్నారు. మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తే పరిస్థితి మొదటికి వస్తుందన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించాను..అభివృద్ధి చేశాను..తనకే ఓటు వేయాలని ప్రకాష్ గౌడ్ అభ్యర్థించారు.మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు.పేదరికం తొలగించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. పేద మైనార్టీ యువతుల పెండ్లిళ్ల కోసం షాదీముబారక్ పథకం ద్వారా రూ.100,116 ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు.మైనార్టీల అభ్యున్నతి, వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉర్దూను తెలంగాణలో రెండో అధికార భాషగా గుర్తించామన్నారు.మైనార్టీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకు లింకేజీ లేకుండా పూర్తి స్థాయిలో ప్రభుత్వమే షూరిటీ ఇచ్చి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వనుందన్నారు.ముస్లిం మైనార్టీల పేదరికానికి కారణం 60 ఏండ్ల కాంగ్రెస్, బిజెపి పాలనే అన్నారు. అన్ని వర్గాలు బాగుంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముర్తుజ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తీగల అనుచరుగణం కాంగ్రెస్‌లో చేరిక

**కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన కేఎల్ఆర్**



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 25): మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రధాన అనుచర గణం మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్ రెడ్డి,లేమూరు రైతు విభాగం అధ్యక్షుడు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కేఎల్ఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి, లేమూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల ఇంద్రా రెడ్డి, గూడూరు రవీందర్ రెడ్డి, ఎలుక సుధాకర్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, గారల వీరేష్, చింతకింది కృష్ణ, మంచాల భాస్కర్, గుల్వి రమేష్, పెండ్యాల రవి, చిన్నగళ్ళ రాజభూషణం, వంగా పవన్ రెడ్డి, మహమ్మద్ అఖిల్, భూసర మోని యాదయ్య, వడ్డే సత్తయ్య, మంచాల లక్ష్మయ్య, గంగేరి గణేష్, కాసంశెట్టి బలం, మంచాల చిన్న యాదయ్య, చిన్నగల్ల లక్ష్మయ్య,గుల్వి నరసింహ, గులివి భాస్కర్, ప్రభాకర్, దశరథ, కత్తుల సురేష్, మంచాల శ్రీనివాస్, ముచ్చర్ల రాములు, భాష మౌని కృష్ణయ్య, దప్పు జంగయ్య దప్పు కృష్ణయ్య జంగిలి మహిపాల్, జంగిలి విజయభాస్కర్ ,జంగిలి యాదయ్య ,మంకాల శ్రీకాంత్, జంగిలి ప్రభాకర్ ,జంగిలి కిరణ్ కుమార్, దప్పు రాజు, జంగిలి జైపాల్, ఈశ్వరయ్య, మంచాల జంగయ్య, చిన్న వెంకటయ్య, అశోక్, మంచాల దేవేందర్, బుట్టి జంగయ్య ,బుట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ అధిక ప్రాధాన్యం

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ అధిక ప్రాధాన్యతనిస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం డిప్యూటీ మేయర్ సమక్షంలో గంధంగూడ ప్రాంతానికి చెందిన మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీఠ వేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాశం కుమార్ యాదవ్, ముస్లిం మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌ని గెలిపిద్దాం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిదాం అని మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిలర్ పురుషోత్తం, పద్మారావు, సత్యనారాయణ ఆద్వర్యంలో ప్రాచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల పాలు చేసిన కెసిఆర్ పాలన నుండి విముక్తి రావాలంటే కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించి పెదలకు విముక్తి తెప్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరు మర్చిపోకుండా ఈ నెల 30వ తేదిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్

- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి మల్లా రెడ్డి పై...దాఖలు
- మల్లారెడ్డి పై చర్యలు తప్పవా...!

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మాల్లారెడ్డిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలైంది. ఎన్నికల కమిషన్ కు ఆయన సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు వివరాలు ఇచ్చారని మేడ్చల్ నియోజక వర్గానికి చెందిన కీసర మండలం రాంపల్లి దాయర గ్రామానికి చెందిన కందాడి అంజిరెడ్డి అనే వ్యక్తి ఈ పిటిషన్ దీని ని దాఖలు చేశారు. దీనిని సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించిన నేపథ్యంలో మల్లారెడ్డికి నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉంది. మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో ఉన్న మల్లారెడ్డి గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు, తాజాగా సమర్పించిన అఫిడవిట్ లో విద్యార్హతలు, వయసు, ఆస్తుల వివరాలను తప్పుగా నమోదు చేసి ఎన్నికల కమిషన్ కు ఇచ్చారని కందాడి అంజి రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై మేడ్చల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లారెడ్డి నామినేషన్‌ను తిరస్కరించకపోగా, కనీసం ప్రజాప్రతినిధ్య చట్టం -1951 లోని



సెక్షన్ 125 (ఎ) ప్రకారం చర్యలు తీసుకోలేద న్నారు. ఈ రిటర్నింగ్ అధికారిపై సెక్షన్ (28ఎ) ప్రకారం చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు తెలుస్తోంది.. అయితే, కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా స్పందించింది. దీని విషయమై ఇటీవల అంజిరెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆ పిటిష న్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయితే, ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని హైకోర్టు సూచించినట్లు తెలిపారు. ఈ కారణం చేతనే సుప్రీం కోర్టును ఆశ్రయించినట్టు తెలిపారు. సుప్రీం కోర్టు తన పిటిషన్‌ను స్వీకరించినట్లు కందాడి అంజిరెడ్డి తెలిపారు. నవంబర్ 30న, పోలిం గ్ జరుగుతున్న నేపథ్యంలో అత్యవసర కేసుగా విచారించి సుప్రీం కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కాగా, ఇటీవల ఓ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో తాను ఎన్నికల కమిషన్ కు ఇచ్చిన అఫిడవిట్లలో తప్పుడు ఇచ్చినట్టు మల్లారెడ్డి చెప్పిన నేపథ్యంలో మల్లారెడ్డిపై చర్యలు తప్పవన్న చర్చ నియోజక వర్గంలో జోరుగా జరుగుతోంది.

# మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలి

- ముదిరాజ్‌లు ఏకతాటిగా బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యండి
- స్వరాష్ట్రంలో బీసీల కష్టాలు తొలగిపోతున్నాయి
- త్వరలో..ముదిరాజ్‌లకు మంచి రోజులు
- ఈసారి రాజకీయ పదవులు, సామాజిక న్యాయంలో పెద్దపీట వేస్తామని సీఎం కేసీఆర్ మాట ఇచ్చారు
- కొడంగల్ ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు



కోడంగల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, బీఆర్ ఎస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు కొడంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి గెలుపు కోసం కొడంగల్ రాఘువేంద్ర ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలతో పోల్చితే బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల



ప్రజలకు మేలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి వల్ల సమైక్య రాష్ట్రంలో బిసి వర్గాలకు జరిగిన అన్యాయాలు ఒక్కొక్కటిగా తొలగిపోతున్నాయ న్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను చాలావరకు పోటీలో దింపడం వల్ల ముదిరాజ్ లకు అవకాశం ఇవ్వలేకపోయామని, ఇకపై మంచి రోజులు రానున్నాయని హామీ ఇచ్చారు. రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్, మేయర్, జడ్పీ, మున్సిప ల్ చైర్మన్, జడ్పిటిసి,ఎంపీపీ పదవుల్లో ముదిరాజ్ లకు తప్పనిసరిగా పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చారని వెల్లడించారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాజకీయ పెదవులతో పాటు జనాభాలో పెద్దవాటగా ఉన్న ముదిరాజ్ లకు సామాజికంగా న్యాయం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌ల చిరకాల డిమాండ్ బిసి డి గ్రూపు నుండి ఏ గ్రూపుకు బదలాయింపు ను కేసీఆర్ నెరవేర్చుతారని చేశారు. ముదిరాజ్ లతో పాటు బిసి వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవా ల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముదిరాజ్ అందరూ ఏకతాటిపైకి వచ్చి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచించారు. ఈ సమావేశం లో.. కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకులు వేణుగో పాల్, నర్సిములు, శివ కుమార్, సాయిలు (కొత్తపల్లి మండలం) నెల్లి రాములు, గోపాల్(మద్దూర్) తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఓపికగా, క్రమశిక్షణతో ఎన్నికల విధులలో పాల్గొనాలి

- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి
- ఎన్నికల సందర్భంగా వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్నా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సమావేశం





వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్25)ః అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా ప్రతి ఒక్క పోలీస్ అధికారి కష్టపడి పని చేయాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పోలింగ్ రోజు బందోబస్త్ వివరాలను వివరించారు. ఎవరు, ఎక్కడ ఏ విధం అయినా విధులు నిర్వహించాలో సిబ్బందికి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యంగా రూట్ మొబైల్ అధికారులు అప్రమతంగా ఉంటూ అందరూ అధికారులతో సమన్వయం తో కలసి పని చేయాలని తెలిపారు.సున్నితమైన, అతి సున్నితమైన గ్రామాలలో బందోబస్త్ నిర్వహించే పోలీస్ అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించాలని ఆయన అన్నారు.సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ జరుతున్న విషయాన్నీ ప్రజలకు తెలియజేయాలని సూచించారు.ఎప్పటికప్పుడు రూట్ మొబైల్ అధికారులతో సమన్వయం తో ఉంటూ ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవ్వరుకూడా పోలింగ్ స్టేషన్ లలోకి సెల్ ఫోన్ లు, కెమెరాలు, వీడియో రికార్డర్లు తీసుకోని వెళ్లకుండా చూడాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది తమ విధుల పట్ల అవగాహనా కలిగి, తమ పై అధికారుల వివరాలు కూడా తెల్సుకొని ఉండాలని తెలిపారు. ఏదైనా అవసరం ఉన్న ఉన్నత అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘతం కల్గించే ఫోటోలు, వీడియోలు, పుకార్ల పైన పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.ఇతర శాఖల అధికారులతో కలసి పని చేయాలని తెలిపారు. ఇప్పటి నుండి పోలింగ్ వరకు చాలా ముఖ్యమైన సమయం అని అందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి అప్రమత్తం గా ఉంటూ విధులు నిర్వహించాలని, అందరూ ఓపికతో, సమయస్పూర్తితో, క్రమశిక్షణతో ఎన్నికల విధులలో పాల్గొని వికారాబాద్ సబ్ డివిజన్ లో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డిఎస్పి నర్సింహులు,సీఐలు,ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పీర్జాదిగూడ నాయి బ్రాహ్మణుల సంఘం

# కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః మేడిపల్లి మండల నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు మాచర్ల రవి వారి బృందం పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అద్యక్షుడు తుంగతుర్తి రవి,శేరి సవితారెడ్డి ఆధ్వర్యంలో, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వరంగల్ హై వే పై గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు తోటకూర వజ్రేశ్ యాదవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు శేరి సవితారెడ్డి, పవన్ గౌడ్,మోహన్ కుమార్, మనిరాం నాయక్, ముదిగొండ రమేష్, నాయి బ్రాహ్మణ సభ్యులు జంపాల శ్రీనివాస్, వేయికండ్ల రాజు,మజార్, మాచర్ల హరీష్, వెంకటేష్, బాలు,కొత్వాల్ రవి, జంపాల శ్రీనివాస్, విజయ్, భూషణ్,దశరద్, తదితరులు హాజరయ్యారు.

### బహుజన రాజ్య స్థాపనకు

# బీఎస్పీ పార్టీని గెలిపించాలి

★ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కుమార్



రోడ్డు షోలో మాట్లాడుతున్నన ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికుమార్

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః మండల పరిధిలోని ఎబ్బానూర్, చింత కుంట గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ అధికారంలోకి రాగానే విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మవద్దని బహుజనులంతా ఏకమై పిఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.మండల అధ్యక్షుడు కావాలి ఆదర్స్, ఉపాధ్యక్షుడు శ్యామ్,జిల్లా ఇంచార్జ్ అరుణ్, అసెంబ్లీ సెక్రటరీ యాదయ్య, మండ ల ఇంచార్జ్ అశోక్,గ్రామ అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు బైండ్ల శివకుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ బీజేపీకి భారీ షాక్..!



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటచారి, పోగుల నరసింహా రెడ్డి అద్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిరచిన వజ్రేష్ యాదవ్.

# రాజేంద్రనగర్ గడ్డ..కాంగ్రెస్ అడ్డా

### -ఐక్యంగా పోరాడి గెలుద్దాం -భారాసను సాగనంపడం ఖాయం -బడుగు వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం -వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేజిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారి బతుకులు బాగుపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ సాయి కృష్ణ నగర్, కృష్ణానగర్, రెడ్డి బస్తీ, బృందావన్ కాలనీ, దళిత బస్తీ తదితర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి కస్తూరి నరేందర్ ముదిరాజును గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని చెప్పారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వివరించాలని మండిపడ్డారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటే సొమ్ము చేసుకున్నది ఎక్కువ అని ఆరోపించారు.భారాస అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు ఓటమి భయం పట్టుకుందన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని తెలిపారు బలవంతమైన శత్రువుతో మనమంతా ఐక్యంగా పోరాడి గెలుద్దామని పిలుపునిచ్చారు.అడ్డంకులు సృష్టించినా రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.భారాస, భాజపాలు కాంగ్రెస్‌ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు.కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటకలో గ్యారంటీలు అమలు కావడం లేదంటూ భారాస తప్పుడు ప్రచారంతో పాటు తప్పుడు ప్రకటనలు ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.పదేళ్ల కాలంలో భారాస ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ భూములను భారాస సర్కారు అమ్ముకుందని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు అమరవీరుల కుటుంబాలను విస్మరించిందని మండిపడ్డారు.పేదల కష్టాలను తెలుసుకున్న సోనియాగాంధీ ఆరు గ్యారంటీ పథకాలను తీసుకొచ్చారన్నారు.హస్తం పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు.రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే కోరని బాల్ రాజ్ తెలిపారు.భారాస పాలనలో ఏ రంగం అభివృద్ధి చెందలేదని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిం చలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,పార్టీ నాయకులు కోరని శ్యామ్, మన్నె నర్సింగరావు,కిరణ్, యాదవ్, అంశమ్మ, జాన్సీ,వినోద్ చారి ,పెండ్యాల శ్రీధర్,కోరని నరేందర్ ,కోరని కుమార్ ,నాగమణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదకు ఇల్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది మాత్రమే

-రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి, తొండుపల్లి, ఊట్‌పల్లి, ఇంద్రానగర్, ఇంద్రారెడ్డి కాలని, రాళ్లగూడ, మధురానగర్, ఆర్బీనగర్, సిద్ధాంతి, కొత్వాల్‌గూడ గ్రామాల్లో శంషాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ ఆద్వర్యంలో రాజేంద్రనగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేంద ర్ న్నికల ప్రచారం రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్బంగా కస్తూరి నరేందర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతు... తెంలగాణలో పేదలకు ఎప్పుడు అండగా నిలబడింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నాడు పేదలకు 60 గజాల ఇంటి స్థలాలను పంపిణి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నేడు ప్రజలకు ఆరు గ్యారంటీలు ప్రకటించి పేదలు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ఇల్లులేని పేదలకు 60 గజాల స్థలాన్ని ఇప్పించే భాధ్యత నాదేనని ప్రజలకు హామీనిచ్చారు. ఇప్పటి వరకు బీఆర్‌ఎస్ నాయకులు స్థానిక ఎమ్మేల్యే రాజేంద్రనగర్ అభివృద్ధిలో వెనకబడి పోయారన్నారు. వారి మాయమాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ హస్తం గుర్తుకే మీ ఓటేసి భారీ మెజార్టీతో గెలించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, చంద్రశేకర్, మహేందర్, ఆనంద్, సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు దేవుడయ్యాడు

### కర్ణాటకలో కాంగ్రెస్ కరెంట్ ఇవ్వక రైతుల బతుకులే ఎండిపోతున్నాయి : ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య







మొయినాబాద్ మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి 10 సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్ర మా అభివృఎద్ధి చెందుతూ రైతులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పాలనలో నెర్రెలు బారిన పొలాలకు మిషన్ కాకతీయతో లక్షల ఎకరాల్లో నీరు అందిస్తూ 24 గంటలు కరెంటు ఇస్తూ రైతుల మోకాల్లో చిరునవ్వు చిందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు శనివారం మండల పరిధిలోని అప్పోజిగూడ చిల్కూర్ ఎంకేపల్లి అమ్డాపూర్ ఖాసీం బౌలి శ్రీరాంనగర్ వెంకటాపూర్ హిమైత్ నగర్ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది గ్రామాలకు ఎమ్మెల్యే అభ్యర్థి అడుగుపెట్టడంతో బ్యాండ్ మేళాలతో గ్రామానికి స్వాగతం పలికారు మహిళలు హారతి పట్టి నుదిటిన వీర తిలకం దిద్దారు అభిమానులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృఎద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు ముఖ్యంగా దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంట్ ఇయ్యని ముఖ్యమంత్రి వాళ్ళు ఉన్నారు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రైతులకు మూడు గంటల కరెంటు కూడా సరిగా ఇవ్వటం లేదని అక్కడి రైతులు లబోదిబోమంటూ వారి ఆవేదనలు తెలంగాణ రాష్ట్ర మంత్రులకు విన్నవించుకుంటున్నారన్నారు రైతులకు ప్రతి ఏటా పంట పెట్టుబడులకు ఎకరాకు పదివేల ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంటే రైతులకు ఆర్థిక సాయం చేయొద్దని కోర్టుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు సిగ్గు రైతులను ఓట్లు అడుగుతున్నారని ఆయన విమర్శించారు టిఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పం గొప్పది కాబట్టి న్యాయస్థానం తమ వైపు నిలిచిందన్నారు త్వరలోనే ప్రతి రైతు ఖాతాలో రైతుబంధు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు దేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర ప్రజలకు దేవుడయ్యాడని కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లోని రైతులు కితాభిస్తున్నారని తెలిపారు కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలను ప్రజలకు రైతులకు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా రైతులకు చాలిచాలని కరెంటు ఇవ్వడంతో అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు గృఎహవినియోదారుల కూడా కనీసం సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి ప్రతి పేదవాడికి ఏదో ఒక రూపకంగా చేరాయి అన్నారు ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాడికి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 3000 ఆర్థిక సాయం వృఎద్ధి చెల్లించడం జరుగుతుందని చెప్పారు ఎంతోమంది పేద ప్రజలు అనారోగ్యం బారిన పడి ఖరీదైన వైద్య సేవలు పొందలేక మృఎతి చెందుతున్నారని ఆ పేదవాడికి ఖరీదైన వైద్య సేవలో అందించేందుకు 15 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్య రక్ష పథకాన్ని తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ప్రజలకు ఇవ్వని హామీలు కూడా అమలు చేశాడని మూడోసారి అధికారం చేపడితే మ్యానుఫ్యాక్టోలో పెట్టిన పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆరు వారంటీ లేని గ్యారెంటీ లతో ప్రజలను మోసం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని తెలిపారు హైదరాబాద్కు తాగునీరు అందిస్తున్న జంట జలషాలైనా మైసాగర్ గండిపేట్ జలాశయాలకు పరిరక్షిస్తూ చేవెళ్ల ప్రాంతాన్ని హెచ్ఎండిఏ విధివిధానాల ప్రకారము అభివృఎద్ధి చేయడం జరుగుతుందని ఇప్పటికే 111 జీవో ను సవరించడానికి జీవో 69 తీసుకురావడం జరిగింది అన్నారు హెచ్ఎండిఏ విధివిధానాల ప్రకారం అభివృఎద్ధి చేయడానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే చేవెళ్ల ప్రాంతం అభివృఎద్ధి చెందుతుందని మరోసారి అవకాశం కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో నక్షత్రం జవంత్ చిలుకూరు సర్పంచ్ స్వరూప మాజీ జెడ్పిటిసి కొంపల్లి అనంతరెడ్డి బి ఆర్ ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న మండల పార్టీ ఉపాధ్యక్షులు జవంత్ బాలరాజ్ ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ ఏఎంసీ చైర్మన్ రావు మాజీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి డైరెక్టర్ రాజీవ్గౌడ్ కుమార్ రాములు బిక్షపతి గౌడ్ బిఆర్ఎస్ లీగల్ సేల్ మండలాధ్యక్షుడు లాయర్ సురేందర్ గౌడ్ శ్రీహరి యాదవ్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రవి యాదవ్ కృఎష్ణారెడ్డి కృఎష్ణమాచారి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హోరెత్తిన కాంగ్రెస్ ప్రచారం...

అడుగు అడుగునా కాంగ్రెస్ హవా...





మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః తెలంగాణ శాసన సభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ఉపందుకుంది. ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ శంషాబాద్‌లోని గొల్లపల్లి, రాళ్లగూడ దొడ్డి, తొండుపల్లి, బుతపల్లిలోని జోరుగా రోడ్ షో చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సునామిలా తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిమానం చూస్తుంటే కాంగ్రెస్ తెలంగాణలో జెండా ఎగురవేయడం తథ్యం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటులు అమలు చేసి పేదరికం నుండి విముక్తి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు కెసిఆర్‌ని చిత్తు చిత్తుగా ఓడించి కాంగ్రెస్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు వెల సంఖ్యలో పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : పలు వార్డులలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రచారం చేస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

# జంట కార్పొరేషన్లలో హస్తం హవా...

# కాళీ అవుతున్న కారు



సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పులకండ్ల హేమలతజంగారెడ్డి

- కాంగ్రెసులోకి కొనసాగుతున్న చేరికలు
- కార్పొరేటర్ పులకండ్ల హేమలతజంగారెడ్డి
- మేడిపల్లి మాజీ వార్డు సభ్యులు
- గౌడ సంఘం అధ్యక్షుడు చెరుకు మహేష్ గౌడ్
- 11వ డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు
- బోడుప్పల్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు
- పెయింటర్స్ యూనియన్ సభ్యులు



వజ్రేశ్ యాదవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన డ్రైవర్,పెయింటర్ కార్మికులు



సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చెరుకు మహేష్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 25):
మేడ్చల్ జిల్లా బోడుప్పల్,పీర్జాదిగూడ జంట కార్పొరేషన్లలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.నాయకుల మధ్య అంతర్యుద్ధం రాజీనామాల వరకు చేరింది.బీఆర్ఎస్ కు చెందిన కార్పొరేటర్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, గుర్రాల వెంకటేష్ యాదవ్,దానగళ్ల యాదగిరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి అద్వర్యంలో 11వ వార్డు నుంచి భారీగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో బి.ఆర్.ఏస్ నాయకులు ఆటో డ్రైవర్స్ యూనియన్,పెయింటర్స్ యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకి ధన్యవాదాలు తెలియజేసారు.పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులకి సూచించారు. బోడుప్పల్ 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మేడిపల్లి మాజీ వార్డు సభ్యులు,గౌడ సంఘం అధ్యక్షుడు చెరుకు మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల నర్సింహ రెడ్డి, కాటపాక కుమార్, క్రిష్ణ చారి, బొట్టుంమచి సునీల్, కాటపాక భరత్ తదితరులు పాల్గొన్నారు.



బి.ఆర్.ఏస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న వజ్రేశ్ యాదవ్.



మహిళా నాయకులకు అభివాదం తెలుపుతున్న వజ్రేశ్ యాదవ్

# అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించండి

★ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 25): అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించి తనను గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్నికల ప్రచారం లో భాగంగా బాల్రెడ్డిగూడెం చీమలదరి దేవరంపల్లి చక్రంపల్లి ఎంకతల టేకులప ల్లి మక్త తాండ మోమిన్ పెట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ గ్రామాన పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు ఉంటున్న స్థానిక అభ్యర్థి నైన తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం వారంటీ లేని గ్యారెంటీ పథకాలతో మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఓటర్స్ వారి మాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందంటే కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం అని చెప్పక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్, మర్పల్లి ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు హరి శంకర్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ రోజా, వైస్ ఎంపీపీ మానస, మండల రైతు బంధు అధ్యక్షులు అజీజ్, సర్పంచులు అంగెరి శ్రీనివాస్ రెడ్డి, చంద్రకళ బొద్దు, అలవేలమ్మ, బి.నవనీ త సరస్వతినాయకులు బైండ్ల బిచ్చన్న, సొసైటీ డైరెక్టర్ వెంకన్న, శ్రీరాములు, కృష్ణారెడ్డి, రామచంద్ర రెడ్డి, ముత్యం రెడ్డి, సంజీవులు, కుమారి గూడెం కృష్ణ, అనంతయ్య, ఉప సర్పంచులు రైస్ మండల తెరాస నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు
- కాంగ్రెస్ పార్టీ నేత,సిరిగిరిపేట్ మాజీ సర్పంచ్ వెంకటయ్య



తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్25):తాండూరు మండల పరిధిలోని సిరిగిరి పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నేత,సిరిగిరిపేట్ మాజీ సర్పంచ్ వెంకటయ్య గ్రామంలో ఇంటింటికి,గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ సకాలంలో అందించారని తెలిపారు. 6 గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, వీరయ్య,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా హోరుగా బిఆర్ఎస్ ప్రచారం

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందుతాయి
- బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్25): తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి, మిట్ట బాస్ పల్లి, సిరిగిరిపెట్ తోపాటు వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బీమా రైతు బంధు పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు అభివృద్ధికి, యువతకు, ఎంతో చేస్తారని ఇంటికి తిరుగుతూ ప్రచారం చేశారు.ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్ పార్టీ పథకాలు అందాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కోట బాస్ పల్లి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేందర్ రెడ్డి,పిఎసిఎస్సి డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మొలప్ప ,గ్రామ సర్పంచ్ నాగర్జున , సిరిగిరి పెట్ ఎంపీటీసీ సుశీల భర్త వెంకటేష్, ఉప సర్పంచ్ నర్సింలు, యంగ్ లీడర్ శివ, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దళితుల పై వరాల జల్లు కురిపించిన

## సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు

★ బీఆర్ఎస్ నాయకులు పెద్ది అంజన్న, పడిగల అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వికారాబాద్‌రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 25): వికారాబాద్ నియోజక వర్గ దళిత ప్రజల దరిద్రం పోయి,దళిత బంధుతో ధనవంతులుగా కేసీఆర్ చేయనున్నారని బీఆర్ఎస్ నాయకులు పెద్ది అంజన్న,పడిగల అశోక్ అన్నారు. శనివారం వికారాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వికారాబాద్ లో ప్రజా ఆశీర్వద సభ ఏర్పాటు చేసిన దానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వచ్చి దళితుల పై వరాల జల్లు కురిపించారని,దానిలో ముఖ్యమైనది ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇస్తానడం సంతోషం అన్నారు.60 సంవత్సరాల దళితుల ఇండ్లలో దరిద్రం పోయి వెలుగులు వస్తాయన్నారు.ప్రతి ఒక దళిత కుటుంబాలు బీఆర్ఎస్ కు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కు భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి ఉన్నారు.

# తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యమే

- దొరల గాడీల పాలన వద్దు.... ప్రజా పాలన కావాలి
- అధికారంలోకి వచ్చిన వెంటనే జనగణన చేస్తాం
- భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కెఎల్ఆర్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చదువుకున్న యువతులకు ఉచితంగా బ్యాటరీ స్కూటిలు అందిస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రేషన్ షాపుల్లో 9రకాల నిత్యావసర సరుకులను అందిస్తామన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యనందిస్తామన్నారు. 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఒకే ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. దొరల గాడీల పాలన వద్దు.... ప్రజా పాలన కావాలని తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం అసాధ్యమని, బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒకటేనని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమిలేదన్నారు. పార్టీలు మారే రత్నం ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని, రత్నం మోసగాడని అతనికి ఓటేస్తే ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించి భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అందరికి సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతుందన్నారు. దేశంలో రిజర్వేషన్లతో పాటు రాజ్యాధికారం అందిస్తామని చెప్పారు. ఎస్సీ,బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే జనగణన చేసి అన్ని కులాలకు దమాషా ప్రకారం రాజ్యాధికారం అందిస్తామన్నారు. బీం భరత్‌ను గెలుపిస్తే ఈ ప్రాంతానికి సేవ చేస్తాడని, తనతో సేవ చేయించే బాధ్యత నాదేనని తెలిపారు. ఈసమావేశంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, అసెంబ్లీ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ముడిమ్యాల సోసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ రమేష్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్,చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ పాటి దామోదర్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ఆశోక్, సీపీఐ నాయకులు రామస్వామి, నాయకులు అత్తెల్లి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి బీసీ బిడ్డా ముఖ్యమంత్రి కావాలి

- ఓట్లు మావీ... సీట్లు మీకా..
- తాండూరు సభలో గర్జించిన పవన్ కళ్యాణ్



రోడ్ షోలో మాట్లాడుతున్న పవన్

తాండూరు మేజర్ న్యూస్ ( నవంబర్ 25): తెలంగాణ రాష్ట్ర నికి బీసీ ముద్దు బిడ్డా ముఖ్యమంత్రి కావాలి అని జన సేన పార్టీ అధ్యక్షుడు , ప్రముఖ సినీహీరో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అత్యధిక శాతం బీసీ ఓట్లు కలిగి ఉండగా ఓట్లు మావీ సీట్లు మీకా అని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లో జరిగిన ప్రచార సభలో అయన గర్జించి హోరెత్తించారు. బీసీ లకు డబ్బులు తయులా లు ముఖ్యం కాదు అని రాజ్యాధికారం కావాలని ఆయన అన్నారు. కొద్ది శాతం ఓట్లు ఉన్న వారు పదవులు అనుభవించగా ఇతరులు ఎట్టి చాకిరికి సరి పోతున్నారని అన్నారు అవినీతి అక్రమాలకు కళ్ళెం వేయడానికి , సమాజంలో మార్పులు తేవడానికి జన సేన పార్టీ పోరాడుతుంది అని ఆయన అన్నారు. తమ పార్టీ లొ నిప్పులు చెరిగే యువత ఉన్నదని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞం పేరుతో వైఎస్ దోచుకున్నారని పవణ్ కళ్యాణ్ గుర్తు చేశారు. సమాజంలో మార్పులు తేవడానికి గద్దర్ ఎంతగానో పోరాటం చేశారు అని ఆయన అశాయ సాధన కోసం అందరూ ముందుకు రావాలి అని అన్నారు. మంద కృష్ణ మాదిగ మాదిగల ఆత్మ గౌరవాన్ని నిల బెట్టారని అన్నారు. తనకు ఆంధ్ర జన్మను ఇవ్వగా తెలంగాణ పునర్జన్మ ను ఇచ్చింది అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర నికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి అని ఆయన అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తమ దృష్టికి తెస్తే ముందుకు వచ్చి పోరాటం చేస్తాను అని అన్నారు. తాండూరు లొ జరిగిన ఈ సభకు పెద్ద సంఖ్యలో యువత హాజరు కావడం అభినందనీయం అని అన్నారు. బీజేపీ.. జన సేన పార్టీల నుండి ఉమ్మడి అభ్యర్థిగా జన సేన పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్ తాండూర్ నుండి పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక్కడి బీజేపీ పార్టీ నేతలు ముఖ్యంగా రమేష్ కుమార్ తనకు దక్కే సీటును త్యాగం చేసి జన సేన పార్టీకి ఇచ్చారు అని రమేష్ కుమార్‌ను అభినందించారు. ఇక్కడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్, జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, నేతలు సుదర్శన్ గౌడ్, బాద్రు, రజినీ కాంత్, పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అంతకు ముందు విలియమున్ పాటశాల మైదానప్రాంతం నుండి ఇందిరా చౌక్ వరకు రోడ్ షో నిర్వహించారు పెద్ద ఎత్తున తరలివచ్చాన యువకులు కేరింతలు డ్యాన్స్ లతో ఈ ప్రాంతం అంతా దద్ద రిల్లీ పోహింది.



## విలేకరులు ఐతే ఏంటి

# ఏమైనా పీకుతారా?

- ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి...?
- సెలబ్రిటీ రిసార్ట్‌లో నిర్వహించిన కుర్మా కులస్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ విలేకరి పై దాడి
- మల్లారెడ్డికి ఓటు వెయ్యాలని హుకుం జారీ చేసిన మేయర్
- ఆమాటతో సభలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది
- కుర్మా సంఘం లోనే రెండు గ్రూపులుగా ఏర్పడి కుర్చీలతో కొట్టుకున్నారు
- ఈ తతంగం మేయర్ తండ్రి అయ్యప్ప ,సోదరుడు భార్గవ్ ఆధ్వర్యంలో జరిగింది
- శామీర్ పేట మండల విలేకరులు శామీర్ పేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు



షామిర్ పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 25):
మేడ్చల్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా సెలబ్రిటీ రిసార్ట్లో నిర్వహించిన కుర్మా సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలోని సెలబ్రిటీ రిసార్ట్లో కుర్మ సంఘం ఆత్మీయ సమ్మేళనం సుమారు 2000 మందితో జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

కుర్మా కులస్థులు మంత్రి మల్లారెడ్డి మద్దతు తెలపాలని హుకుం జారీ చేయగా కుర్మ కులస్థులు కొందరు ఆమాటకు కుర్చీలనుండి లేచి తిరగబడ్డారు. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఒకరిపైకి ఒకరు కుర్చీలతో దాడి చేసుకున్నారు. ఈ దాడి దృశ్యాలు అక్కడే ఉన్న ఓ శామీర్ పేట మండల విలేకరి చిత్రికరిస్తుండగా అతని ఫోన్ ను లాక్కోని అతన్ని కింద పడేసి దాడి చేశారు. కింద పడిపోయిన విలేకరి దాడి చేస్తున్న వారితో నేను విలేకరినని వారితో చెప్పగా కుర్మ కులస్తుల లోని ఇద్దరు వ్యక్తులు అయితే ఏంటి విలేకరులు అయితే ఏమైనా పీకుతారా...? ఎవరి చెప్పుకుంటారో చెప్పుకోండి...? అంటూ ఉద్రేకంతో రెచ్చిపోతు అధికార అహంకారంతో దుర్భషాలడారూ. విలేకరిపై దాడి చేసింది ఎవరని ఆరా తీయగా జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య అనుచరుడు కాశీ,సోదరుడు భార్గవ్ అని తేలింది. ఈ తతంగం మొత్తం జవహర్ నగర్ మేయర్ కావ్య తండ్రి అయ్యప్ప ,సోదరుడు భార్గవ్ ఆధ్వర్యంలో జరిగింది. వెంటనే శామీర్ పేట మండలంలో పని చేస్తున్న విలేకరులు అందరూ కలిసి శామీర్ పేట పోలీస్ స్టేషన్లో దాడికి పాల్పడిన వారిపై పిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే జిల్లాలోని విలేకరులందరు పెద్ద ఎత్తున నిరసన చేపడ్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యుడు, ఉమ్మడి శామీర్ పేట ప్రింట్ మీడియా అధ్యక్షుడు గంజి రమేష్ హెచ్చరించారు.



# సబితా ఇంద్రారెడ్డినీ గెలిపిస్తాం...

- 30, 31వ జనప్రియ మహానగర ప్రజలందరూ నీరాజనాలు అర్పించారు
- మీర్ పేట్ 30,31 డివిజన్ల కార్పొరేటర్లు ప్రమీల యాదగిరి, విజయలక్ష్మి రాజ్ కుమార్

బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 25); రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నీ అధిక మెజార్టీ తో గెలిపిస్తామని జన ప్రియ మహానగరం జనం పలికారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటింటి ప్రచారంలో రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి విజయం సాధిస్తుందని సబితా ఇంద్రారెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీర్ పేట్ మునిసిపల్ కార్పొ రేషన్ 30వ,31వ డివిజన్ల కార్పొరేటర్లు ప్రమీల,విజయలక్ష్మి ఇంటిం టి ప్రచారం చేశారు.

అదేవిధంగా శుక్రవారం రాత్రి మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్డు షోలో జనప్రియ మహానగర ప్రజలందరూ నిరజనా లు అర్పించారు. గులాబీ దండు గులాబీ పూలతో స్వాగతం పలికారు. శనివారం నాడు ఆమె జన ప్రియ కాలనీలో ప్రచారం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు చేస్తున్న అభివృద్ధిని చూసి సబితా ఇంద్రారెడ్డికి ఓటు వేయా లని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ భర్త రాజు, డివిజన్ సభ్యులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.







# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

- కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి



కాంగ్రెస్ యువ నాయకుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎంపీటీసీలు ఆనంద్‌రెడ్డి, దేవుజనాయక్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 25): వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ 6 గ్యారంటి పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్త లు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కోస్గిలో యువ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీని తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా కోస్గి మాజీ ఎంపీటీసీ ఆనంద్‌రెడ్డి, దుద్యాల మాజీ ఎంపీటీసీ దేవుజనాయక్ తదితరులు తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తలచుకుంటే ఏదైనా జరుగుతుందని, అధికారం ఎవరి సొత్తు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గెలుపోటములను నిర్ణయిస్తారన్నారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారని, ఆ డబ్బులు వాళ్ల సొంత డబ్బులు కావని, ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర శైవ మహేశ్వర, లింగ బలిజ సమ్మేళనంలో పాల్గొన్న కర్నాటక మంత్రి, ఎమ్మెల్యే కోస్గి పట్టణంలోని పంచాక్షరీ హాల్‌లో శనివారం నిర్వహించిన వీర శైవ మహేశ్వర, లింగ బలిజ ఆత్మీయ సమ్మేళనంలో కర్నాటక రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, హుబ్లీ ఎమ్మెల్యే ప్రసాద్‌కుమార్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఈ సారి ఎన్నికల్లో కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి

### రావుల్‌పల్లిలో డీఎస్పీ జానయ్య ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 25): ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ జానయ్య తెలిపారు. శనివారం కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి గ్రామంలో డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జానయ్య మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు ఎల్లవేళాల తోడుంటారని, ప్రజల్లో ధైర్యాన్ని కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐలు రాములు, పరమేశ్, ఎస్సైలు భరత్‌రెడ్డి, రమేశ్‌కుమార్, పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# సాంకేతిక రంగంలో నైపుణ్యతతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు

### హనీవెల్ కంపెనీ డైరక్టర్ సురేష్ పల్లె



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 25): సాంకేతిక రంగంలో నైపుణ్యత పెంపొందించుకున్నప్పుడే మెరుగైన ఉపాధి అవకాశాలు అందుతాయని హనీవెల్ కంపెనీ డైరక్టర్ సురేష్ పల్లె అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అదే స్థాయిలో ఉపాధి అవకాశాలు అపారమని గుర్తు చేశారు. విద్యార్థులు చేపట్టనున్న నూతన ప్రాజెక్ట్‌లకు హనీవెల్ కంపెనీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణలు చేపడుతు మెరుగైన ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక రంగంలో పోటీ ఎదుర్కోవడానికి నిత్య అధ్యాయనం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులు ఐసిటి అకాడమి డైరక్టర్ ఎన్.అమర్‌నాథ్, సంస్కృతి విద్యా సంస్థల కార్యదర్శి ఎం.రాజేంద్రకృష్ణ, ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నీలిమసింగ్, వివిధ విభాగాల ప్రిన్సిపల్‌లు, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ నేతల అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్చేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు లక్ష్మయ్య, రమేష్ హైదరాబాద్ లో ఉండే గ్రామానికి చెందిన ఓటర్లను కలిసి.. బీఆర్ఎస్ కు ఓటు వేయాలని కోరేందుకు తుఫాను వాహనంలో బయలుదేరగా హైదరాబాద్ అజీజ్ నగర్ సమీపంలో వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వారు ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దామర్చేడ్ గ్రామంలో నిర్వహించిన రమేష్ అంత్యక్రియల్లో పాడె మోశారు. రమేష్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని.. నా వంతుగా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఒక మంచి నాయకులను కోల్పోయిందని.. రమేష్, లక్ష్మయ్యల మృతి పార్టీకి తీవ్ర నష్టామన్నారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు మెరుగైన చికిత్స అందేలా చూస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంట బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు పురుషోత్తం రావు, విజయ్, తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తాం



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెల 25000 రూపాయల పెన్షన్ ఇస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని మధు కాలాని, రాజీవ్ నగర్, రిక్షా కాలనీ, రామయ్య గూడా, ఎంఐజి కాలనీలలో ప్రసాద్ కుమార్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేస్తాడని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్ ను గద్దె దించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో తనను గెలిపించాలని అన్నారు.పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బలరాజ్ గౌడ్‌కి సన్మానం



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః హరిహరపుత్ర సేవాసమితి ఆధ్వర్యంలో బాలరాజు గౌడ్ ను ఘనంగా సన్మానించారు.మహా పాదయాత్రతో శబరిమల వెళ్లి వచ్చిన సందర్భంగా బాలరాజు గౌడ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింరెడ్డి నవీన్ రెడ్డి హాజరై సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కర రెడ్డి, శ్యామ్, రమేష్,హరి, జంగారెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సును అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): బస్సును అతివేగంతో, అజాగ్రత్తగా నడిపి అందులోని ప్రయాణికుల గాయాలకు కారణమైన హైద్రాబాద్ -1 డిపోకు చెందిన ఆర్టీసి బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు నందిగామ సి.ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట్ జిల్లా నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి ఈనెల 24న రాత్రి 10గంటల సమయంలో హైద్రాబాద్ వెళ్ళడానికి మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో హైద్రాబాద్-1 డిపోకు చెందిన బస్సును ఎక్కాడు, ఇట్టి బస్సు మార్గమధ్యంలోని నందిగామ మండల శివారులో గల 44వ నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తుండగా అందాజ 11 గంటల సమయంలో నందిగామ శివారులో గల భారత్ పెట్రోల్ పంపు దగ్గరలో హైద్రాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసి బస్సు డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ బస్సును కుడివైపు గల డివైడర్‌ను దాటి హైదరాబాద్ నుండి షాద్‌నగర్ వైపు వెళ్తున్న కంటైనర్‌కు ఢీకొట్టగా బస్సులో ప్రయాణిస్తున్న నవీన్‌తో పాటు మరికొంతమంది ప్రయాణీకులకు తలకు, శరీర భాగాలకు రక్తగాయాలైనట్లు సి.ఐ తెలిపారు. ఈ విషయమై బస్సును నిర్లక్ష్యంగా అతివేగంగా నడిపి తమ గాయాలకు కారణమైన బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని నవీన్ నందిగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో డ్రైవర్ గురించి విచారించగా కొత్తకోట కు చెందిన శివయ్యగౌడ్ అని తెలిసిందని, నవీన్ ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ సురేష్ తెలిపారు.

# పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ రావాలి

-గారడీ మాటలతో మరోసారి మోసం చేయాలని వస్తున్న కేసీఆర్ -ప్రజల కోసం కొట్లాడిన చరిత్ర నాది -తిరుపతి లడ్డూలు, టికెట్లు అమ్ముకున్న చరిత్ర యాదయ్యది -ఊసరవెల్లిలా పార్టీలు మారే రత్నంను నమ్మొద్దు -ఆరు గ్యారంటిలతో కాంగ్రెస్ అధికారం -ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లగూడ, కేసారం, దామరిగిద్ద, ఖానాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలుపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కేసారం గ్రామంలో తమిళానాడు ఎంపీ విష్ణుప్రసాద్ పాల్గొని కాంగ్రెస్ ఆరు గ్యారంటిలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా అభ్యర్థి భీం భరత్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల బతుకులు మారుతాయన్నారు. కేసీఆర్ గత పదేళ్ల పాలనలో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, గారడి మాటలతో ప్రజలు మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఒకరిద్దరికి దళితబంధు ఇచ్చి దళితులను మోసం చేశారని, బీసీ బంధు పేరుతో కొద్ది మంది బీసీలకు బీసీబంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు డబ్బు, మద్యం ప్రజలకు ఆశ చూపుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే డబ్బులను తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారంటిలతో ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని తెలిపారు.

ప్రజల కోసం కొట్లాడిన చరిత్ర నాది....ప్రజల కోసం కొట్లాడితే నాపై అక్రమ కేసులు పెట్టారని, భూదందాలు, అక్రమాలు చేయాలేదని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల కోసమే పనిచేస్తానని చెప్పారు. మీ సేవకుడిగా అందరిని కలుపుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత నేరవేరుస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబ పాలన సాగిస్తున్నారని, కుమారుడికి మొయినాబాద్ జడ్పీటీసీ, భార్యకు నవాబుపేట్ జడ్పీటీసీ, కోడలుకు ఎంపీపీ పదవీలు కట్టబెట్టి దళితులను రాజకీయంగా ఎదగనీవ్వడం లేదని విమర్శించారు. నేను ప్రజల కోసం కొట్లాడితే నాపై కేసులు పెట్టారని, ఎమ్మెల్యే కాలె యాదయ్య కలియుగ దైవమైన శ్రీవెంకటేశ్వరస్వామిని మోసం చేసి లడ్డూలు, టికెట్లు అమ్ముకున్నారని మండిపడ్డారు.నాది ప్రజల కోసం కొట్లాడిన చరిత్ర, నీది లడ్డూలు అమ్ముకున్న చరిత్ర అని ధ్వజమెత్తారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఊసరవెల్లిలా పూటకో పార్టీ మారుతున్నారని, ప్రజలకంటే కె.ఎస్ రత్నంకు పదవులే ముఖ్యమని తెలిపారు. బీజేపీకి ఓటేస్తే ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యకు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కె.ఎస్ రత్నంకు జడ్పీచైర్మెన్‌గా ఐదేళ్లు, ఎమ్మెల్యేగా ఐదేళ్లు అవకాశం ఇచ్చారని, తనకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాని అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి చేయకుంటే గ్రామాల్లో నిలదీయండి అని తెలిపారు. ఆరు గ్యారంటిలతో కాంగ్రెస్ అధికారం....కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో అధికారం చేపడుతుందని, రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం తొందరలోనే ఉందన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6గ్యారంటి పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇళ్లు లేని వారికి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలం, రైతుభరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతియేటా రూ.15వేల పెట్టుసాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్‌గా ఇస్తామని, గృహాజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత కరెంట్, చేయూత ద్వారా నెలకు రూ.4వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షల వరకు పెంచనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి విశేషస్పందన లభిస్తుందన్నారు. కాలె యాదయ్య కుటుంబ పాలనను తరిమికొట్టాలని, పూటకో పార్టీ మార్చే కె.ఎస్ రత్నం ఓటేసి వృథా చేసుకోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, అసెంబ్లీ కమిటీ చైర్మెన్ చింపుల సత్యానారాయణరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ముడిమ్యాల సోసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ రమేష్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు,చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ పాటి దామోదర్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీను, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ఆశోక్, సీపీఐ నాయకులు రామస్వామి, నాయకులు మాధవ్‌రెడ్డి, కుమార్, మున్నూర్ జనార్ధన్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం నెంబర్ 1

-కాలె యాదయ్య గెలుపును ఎవరు అపలేరు
-కాంగ్రెస్‌కు ఓటేస్తే 3గంటల కరెంటే
-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి వేసి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అర్హులందరికి పార్టీలకతీతంగా సంక్షేమాభివృద్ధి పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. 24గంటల పాటు ఉచిత కరెంట్ అందిస్తుంటే కాంగ్రెస్ 3గంటలు చాలు అనడం సిగ్గుచేటాన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను గెలిపించుకుని చేవెళ్ల అభివృద్ధికి పాటుపడుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఊరురా, గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య గెలుపును ఎవరు అపలేరని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు లావణ్యశంకర్, మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్‌ముదిరాజ్, ఫయాజ్, నాయకులు మాల సత్తయ్య, కొజ్జెంకి సుదర్శన్, పామెన విజయ్, గౌండ్ల యాదయ్య, శేఖర్, మాల సత్తయ్య, ప్రశాంత్, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, శేరి రాజు, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించండి చేతి గుర్తుకు ఓటు వేయండి

★ఆరు గ్యారెంటీ లు గ్యారంటీగా అమలు చేస్తాం

★ కాంగ్రెస్ అభ్యర్థి కే ఎల్ ఆర్ సతీమణి విజయలక్ష్మి ,బి ఎం సి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 25); 14వ డివిజన్ త్రివేణి నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కే ఎల్ ఆర్ సతీమణి విజయలక్ష్మి తో పాటు బి ఎం సి మేయర్ పారిజాత రెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ త్రివేణి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్షణారెడ్డి కి మద్దతుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి తో పాటు కె ఎల్ ఆర్ సతీమణి విజయలక్ష్మి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం ఆరు గ్యారెంటీ లను గ్యారెంటీ గా అమలు చేస్తామని అన్నారు. నిరుపేద ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలి చేతి గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ లక్ష్మారెడ్డి గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా కె.ఎల్.ఆర్ భార్య విజయలక్ష్మి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేస్తామని అత్యధిక మెజార్టీ తో కే ఎల్ ఆర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం మీర్ పేట్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో మేయర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సీ కార్పొరేటర్లు వేముల నరసింహ, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, డా.. యు.సల్వాచారి, సామల సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాధవ చారి, యాదిరెడ్డి, మనోజ్, విక్రమ్, ధనుష్, విష్ణు, లోకేష్, శ్రవణ్ ,యుగంధర్, ఆనంద్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ

★బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 25); రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయని, రానున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కే. లక్ష్మారెడ్డి భార్య విజయలక్ష్మి, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దొర గడీలు కొల్లగొట్టాలి బీఆఎస్‌ని బొందపెట్టాలి : కిచ్చన్న



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : తెలంగాణలో కేసీఆర్ దురహంకార పాలన చరమాంకం మొదలైంది దొర గడీలను బద్దలుకొట్టి బీఆర్ ఎస్‌ని బొందపెట్టే సమ యమొచ్చిందని మహే శ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి శంషాబాద్ మున్సిపల్ ఎంఎమ్మార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అన్నారు. ఈ సందర్బంగా ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో వున్నారు ఈ ఎన్నికలో కేసీఆర్ దొర పతనం కాయమన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపిం చుకోవాలన్నారు. నాడు ఇందిరమ్మ పథకంతో ప్రతీ పేదవారికి ఇల్లు కట్టించారు కానీ కేసీఆర్ మాత్రం ఆకాశంలో మేడలు కట్టి అందరినీ మోసం చేస్తు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పోదల కోసమే పనిచే స్తుంది అందుకు నేడు కాంగ్రెస్ పార్టీ మెనిపేస్టో ఆరు గ్యారంటీలు ఒక నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రతీ పేదకు ఎంతో అవసరమన్నారు. అందుకనీ కేసీఆర్ మాయ మాటలకు బలికాకుండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ హస్తం గుర్తుకే మీ ఓటేసి రాజేంద్రనగర్ నియోజక వర్గంలో భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బార్గీగా పాల్గొన్నారు.

# ధర్మం అధర్మానికి మధ్య యుద్ధం

- కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ - బీఆర్ఎస్‌ను గద్దె దించుతేనే ప్రజాపాలన - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : ప్రస్తుతం రాష్ట్రంలో ధర్మం అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతుందని, కేసీఆర్ ఎంచుకున్న అధర్మాన్ని ఓటు అనే ఆయుధంతో అంతం చేసి ప్రజలు ధర్మం(కాంగ్రెస్) వైపు నిలబడి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో 50వేల మందికిపైగా హాజరైన బహిరంగసభలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌పాలనలో ప్రజలను పదేళ్లుగా మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు, యువత తీవ్ర నిరాశలో ఉన్నారని, ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు, మైనార్టీ బంధులను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న కేసీఆర్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు.



బీఆర్ఎస్‌ను గద్దె దించుతేనే ప్రజాపాలన: మాజీ ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌ను గద్దె దించుతేనే ప్రజాపాలన సాధ్యమవుతుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ నలు మూలల నుంచి వచ్చిన జన సందోహం మధ్య ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే కాంగ్రెస్ విజయం ఖాయమైందన్నారు. షాద్‌నగర్ గడ్డపై వీర్లపల్లి శంకర్ అఖండ మెజార్టీతో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, నాయకులు బాబర్‌ఖాన్, రఘు, జమృద్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, బాల్‌రాజ్‌గౌడ్, ఖాదర్‌గోరి, అంజద్‌గోరి, కాశీనాథ్‌రెడ్డి, భార్గవ్‌కుమార్, శ్రావణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



## వీర్లపల్లి శంకర్‌ను 25వేల మెజార్టీతో గెలిపించాలి: రేవంత్‌రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో జరిగిన బహిరంగసభలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో 50వేలకుపైగా ప్రజలు హాజరైనట్లు సమాచారం ఉందని, అయితే హెలిక్యాప్టర్ సిగ్నల్ వ్యవస్థ సరిగా పని చేయకపోవడంతో ఇబ్రహీంపట్నంతోపాటు షాద్‌నగర్ బహిరంగసభలకు హాజరుకాలేకపోతున్నానని, షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు మన్నించి కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను 25వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అబద్ధాలకు మారు పేరు కేసీఆర్

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూకబ్జాల చరిత్ర -బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలన..ప్రకాష్ గౌడ్ ది చేతగాని తనం-గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు వందల కోట్లు.. రాజేంద్రనగర్ కు పది కోట్లు ఇవ్వరా..!-నిధులన్నీ మోదీ సర్కారు ఇస్తుంటే తామే పనులు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ గొప్పలు.. -బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి**







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్ధ పాలన,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతగానితనం వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ పై తీవ్రంగా విరుచుక పడ్డారు.మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసంలో బృందావన్ కాలనీ, తదితర బస్తీలకు చెందిన కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు.వారికి కాషాయకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం, రాజేంద్రనగర్,నార్సింగి,పుప్పాలగూడ,వివిధ గేటెడ్ కమ్యూనిటీ ప్రజలతో సమావేశమయ్యారు.అపార్ట్మెంట్ ప్రజల కష్టసుఖాలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... కేసీఆర్ సర్కార్ కుటుంబ పాలనకు తోడు అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. ప్రజలు మార్పు కోరుకోకుంటున్నారని చెప్పారు.నిరుద్యోగ యువత,శంషాబాద్ ఎయిర్ పోర్టు,ఐటీ హబ్ లు, ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగకపోవడం అసమర్థ ప్రకాష్ గౌడ్ కారణమని విమర్శించారు.మాస్టర్ ప్లాన్ అమలులో ఉన్నప్పటికీ అధికార పక్షం కమిషన్లకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు అనుమతి ఇస్తుండడంతో రోడ్ల విస్తరణ ఆగిపోయి ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్న ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను తోకల దృష్టికి తీసుకొచ్చారు.డ్రైనేజీల నిర్మాణం సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే పారుతోందని, రోడ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఏళ్లుగా ఈ సమస్యలపై అడుగుతున్నా అధికార పార్టీ నాయకులు ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన వెల్లబుచ్చారు.వీటిపై స్పందించిన తోకల శ్రీనివాస్ రెడ్డి సమగ్ర ప్రణాళిక లేకపోవడమే సమస్యలకు కారణమన్నారు. సరైన ప్రణాళికతో వెళితే గేటెడ్ కమ్యూనిటీల సమస్యలను తొలగించవచ్చన్నారు. పదేళ్లలో ఎమ్మెల్యే ఒక్కసారి అసెంబ్లీలో రాజేంద్రనగర్ సమస్యలపై మాట్లాడలేదని,అలాంటప్పుడు ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రశ్నించారు. డెవలప్మెంట్ మోడల్ ను ఆవిష్కరించిన తోకలఈసారి ఎన్నికల్లో తనకు అవకాశమిచ్చి తనను అసెంబ్లీకి పంపించాలని గేటెడ్ కమ్యూనిటీ ప్రజలకు తోకల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.తాను వరుసగా రెండు సార్లు కార్పొరేటర్ గా ఎన్నికయ్యాయని,103 కోట్ల రూ?పాయలతో రాజేంద్రనగర్ అభివృద్ధి చేశానని తెలిపారు.ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాత్రం నియోజకవర్గానికి పట్టుమని పది కోట్లు తీసుకురాలేదని,అలాంటప్పుడు అభివృద్ధి ఎలా జరుగుతుందన్నారు.నియోజకవర్గ అభివృద్ధిపై ముందుచూపుతో వెళ్తున్నానని ,ఎస్ఆర్డీపీ నిధులు, ఎస్డీఎఫ్ నిధులతో పక్కా ప్రణాళిక ప్రకారం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. మున్సిపాలిటీలకు కేంద్రం ఇస్తున్న నిధులు, ఇంటి పన్నుల వల్ల వచ్చిన నిధిని సరిగ్గా ఖర్చు చేస్తే అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఇంతకాలం కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు అవకాశమిచ్చిన ఓటర్లు,ఈసారి తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే....ప్రజా సేవకుడిగా పని చేస్తా

ఇబ్రహీంపట్నంలో కబ్జాదారుల భరతం పట్టాలంటే బీజేపీకి ఓటు వేయండి పేద ప్రజల సంక్షేమానికి బీజేపీ పెద్దపీట ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ 25 : ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజా సేవకుడిగా పని చేస్తానని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇబ్రహీంపట్నంలో కబ్జాలకు పాల్పడిన కబ్జాదారుల భరతం పట్టాలంటే ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ, ఉమర్ ఖాన్ గూడ (సంఘీనగర్)లలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో నోముల దయానంద్ గౌడ్‌మాట్లాడుతూ బీజేపి అధికారంలోకి రాగానే ఉచితవిద్య, వైద్యం అమలు చేస్తామని, మహిళలకు 10లక్షల ఉద్యోగాలు, ఉజ్వల లభిదారులకు ఏడాదికిఫ్రీగా 4 గ్యాస్ సిలిండర్లు, రైతులకు వరి పంటకుక్వింటాల్కు మద్దతు ధరపై వెయ్యి రూపాయలబోనస్, రైతులకు పాలిచ్చే ఆవును ఉచితంగాఅందిస్తామని ఇప్పటికే బీజేపి మానిఫెస్టోలోప్రకటించామని తెలిపారు. సామాన్య ప్రజలసంక్షేమాన్ని అభివృాఎద్ధిని దృాఎష్టిలో ఉంచుకొనినరేంద్రమోడి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇప్పుడుమనం బిజేపికి ఓటు వేసి గెలిపించుకోవాలనితెలిపారు. ఇబ్రహింపట్నంలో గత 15 సంవత్సరాలుగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడిన కబ్జాదారుల భరతంపట్టాలంటే బిజేపికి ఓటు వేయాలని విజ్ఞప్తిచేసారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ రౌడీయిజం, వసూళ్ల దందాలు మొదలవుతాయన్నారు. ఏ ఒక్క వ్యాపారి స్వేచ్ఛగా బతకలేడన్నారు. కబ్జాదారులు కావాలో, దందాదారులు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రాష్ట్రంలో నియంత నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు.



# ప్రధాని మోదీ నల్లధనాన్ని ఎందుకు తీసుకురాలేదు..!

**-సోనియాగాంధీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం.. -ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలు సుభిక్షం.. -ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 25 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపిలు ఒక్కటై కుట్రలు పన్నాగాలు పన్నుతున్నారని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు, శనివారం ఆమనగల్లు పట్టణంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే ,ఎంపీలు షకీల అహ్మద్ ఖాన్, నజీర్ హుస్సేన్, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిని ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్నాభిన్నం చేశారన్నారు. తెలంగాణ రాకముందు మిగులు బడ్జెట్ తో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్ని రంగాల్లో తెలంగాణ ముందుండేదని కెసిఆర్ వచ్చిన పదేళ్లలో ఒక్కొక్కరిపై ఒక లక్షా నలభై వేల అప్పులు మిగిల్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఉద్దేశంతో ఈ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఏర్పాటు చేస్తే కెసిఆర్ అప్పుల మీద అప్పులు చేశారన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే బీద ప్రజల బతుకులు బాగుపడతాయన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ నేతలైన ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని కెసిఆర్ తాను తినే కంచంలోనే ఉమ్ము వేసుకునే వ్యక్తి అని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏం చేశారనీ ప్రశ్నించేవారు ఒకసారి గమనించాలన్నారు. ఇందిరమ్మ హయాంలో బ్యాంకులను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చారని. పేదరికం నిర్మూలించిందన్నారు. 70 లక్షల ఎకరాలను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టిందన్నారు. నాగార్జున సాగర్.తదితర ప్రాజెక్టులను కట్టిన ఘనత తమదేరన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు అతలాకు తలమ వుతున్నారన్నారు. దీనంతటికీ మోదీ బాధ్యత వహించాలన్నారు. తెలంగాణలో ఇందిరామరాజ్యం వస్తే ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 2500 ఆడబిడ్డలకు రూ. 500 గ్యాస్ సిలిండర్ రైతుకు సంవత్సరానికి ఎకరాకు రూ.15000 కౌలు రైతుకు రూ.12000 రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్యం, గృాఎహ జ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలాంటి అనేక సంక్షేమ అభివృాఎద్ధి పథకాలు అందిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వృాఎద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. కెసిఆర్ మోదీ ప్రజలకు హామీలు ఇస్తే నెరవేర్చరని సోనియా గాంధీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తామన్నారు. జన్ ధన్ ఖాతాలు తెరిచిన ప్రధాని ప్రజల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని వేశారా అని ప్రశ్నించారు. సచివాలయానికి రాని ముఖ్యమంత్రి ఎలా పరిపాలిస్తాడని ఆయన ప్రశ్నించారు. కేవలం ఫామ్ హౌస్ లో కూర్చుని పరిపాలన సాగిస్తాడని ప్రజల సమస్యలు పట్టించుకోడని కేసీఆర్ ని ఉద్దేశించి అన్నారు. కేవలం వైన్, ల్యాండ్, ఇసుక మాఫియాలకు ప్రోత్సహిస్తూ పేదలను అణగదొక్కుతున్నారన్నారు, పథకాల పేరిట హామీలు ఇస్తూ మోసం చేశారన్నారు. కెసిఆర్ పాలనను అంతమొందించేందుకు కల్వకుర్తిలో కసిరెడ్డిని గెలిపించి శాసనసభ పంపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఈ భారీ బహిరంగ సభలో కర్ణాటక రాష్ట్ర మంత్రి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు రవి, రాఘవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనిత విజయ్, కమ్లి మొత్య నాయక్, వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, మోహన్, బాలాజీ సింగ్, జగన్ తదితరు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట - అభివృద్ధి మీ చేతుల్లో..

**పేదల సంక్షేమమే భారాస ధ్యేయంమాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):పేదల సంక్షేమమే భారాస ధ్యేయమని..ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మీ చేతుల్లోనే ఉందని మైలార్ దేవులపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ, వాంబే కాలనీ,రాజీవ్ గృహకల్ప ఫేస్ -1,ఫేస్ -2 తదితర బస్తీలలో విస్తృతంగా పర్యటిస్తూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన అభివృద్ధిని వివరించారు.మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా టి.ప్రేమ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ...రానున్న కాలంలో మరిన్ని సమస్యలు పరిష్కరించుకుంటామని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో సహకారం అందించారన్నారు.నాయకులు,కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో కష్టించి భారాస అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గత ఐదేళ్ల పాలనలో రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అభ్యున్నతికి కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వ సాయం అందని నిరుపేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి నెల రూ.3 వేలు అందిస్తామని చెప్పారు. రాజేంద్రనగర్ లో రెండు పడక గదుల ఇళ్లు రానివారికి గెలిచిన వెంటనే ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు.ఆసరా పింఛన్‌ను రూ.5 వేలకు పెంచుతామని చెప్పారు.ఈ ప్రాంతాన్ని ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో అన్నివిధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు.మరోసారి ఆశీర్వదిస్తే మరిన్ని పనులు చేస్తానన్నారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్, ఆడికే అర్జున్,నర్సింగ్ ముదిరాజ్,నాడికూడ శంకరయ్య,లక్ష్మిరాజ్, తిరుపతి,రాజు ముదిరాజ్, బండారి యాదగిరి, పుష్ప,శరణమ్మ, తుమ్మల సదానందం,ఖాలీల్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తంకు మద్దతు ఇవ్వండి-కేఎల్ఆర్ ను గెలిపించండి - ఇంటింటి ప్రచారంలో దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్25):మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి హస్తం గుర్తుకు ఓటేసి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి.శనివారం రామకృష్ణాపురం డివిజన్ వాసవి కాలనీ,హరిపురి కాలనీ, లక్ష్మి నగర్,యాదవ్ నగర్ లలో ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే లక్ష్మారెడ్డికి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కి తగిన గుణపాఠం చెప్పి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే మహేశ్వరం అభివృద్ధి చెందుతుందని,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చి తీరుతామని ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి,బండి మధుసూదన్ రావు, జ్ఞానేష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, అక్బర్, పపిరెడ్డి,కళ్యాణ్ యాదవ్, నాభి, ఇస్మాయిల్, పింటూ, సలీం, అలీ, శ్రీశైలం, జాంగిర్,విప్లవ రెడ్డి,నాగేష్, నిర్మలారెడ్డి,రేణుక, స్వరూప, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదర్‌షాకోట్‌లో ఘనంగా మహాపడి పూజ



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : రాజేంద్రనగర్ నియో జకవర్గం గండిపేట్ మం డలం హైదర్‌షాకోట్ గ్రామంలో దండోతికార్ సంతోష్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 వ పడి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వామి ఉమాశంకర్‌రెడ్డి అయ్యప్పకు పడిపూజా చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన స్వరూప భజన మండలి గురు స్వాములు రాజశేఖర్, నవీన్‌ల ఆధ్వర్యంలో భజన కార్య క్రమం నిర్వహించారు. గురుస్వాములు కరింగుల గోపిగౌడ్, సుధాకర్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సాయి, రవి, గంట స్వామి జతిన్, కత్తి స్వామి, హర్ధిక్ సాయి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సంతోషి రాజిరెడ్డి తదితరులు పాల్గొని పూజలు చేశారు.

## బీఆర్‌ఎస్‌కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు : కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపుకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ వ్యాఖ్యా నించారు. శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఒకటవ వార్డులో ఇంటింటికి తిరిగి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీబాయి, సీనియర్ నాయకులు నరేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్మశావాటికల అభివృద్ధికి కృషి : పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25) : బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలో హిందూ స్మశానవాటికల అభివృద్ధికి కృషి చేయడం జరుగు తుందని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఉద్యానవనాన్ని తలపించేలా హైదర్‌షాకోట్ హిందూ స్మశానవాటికను అభివృద్ధి చేశానని ఆయన వెల్లడించారు. శనివారం హైదర్‌షాకోట్ హిందూ స్మశానవాటికను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనప్పటి నుంచి కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఎక్కడ లేని విధంగా హైదర్‌షాకోట్ వైకుంఠధామాన్ని ఉద్యానవనాన్ని తలపించేలా అభివృద్ధి చేశానని అన్నారు. స్మశానవాటికలో దహన సంస్కారాలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్పోరేషన్ నుంచి ప్రత్యేకంగా రూ.40 లక్షల నిధులతో ఉద్యానవనం, దహన సంస్కారాలు సంబంధించిన స్లాబు, సీసీ రోడ్లు, కర్మకాండలు చేయించుకునే వారికి ప్రత్యేక షెడ్‌లు ఏర్పాటు చేయించాలని వెల్లడించారు. మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. గతంలో ఈ స్మశానవాటికలో అరకొర సదుపాయాలు ఉండేవని, ఎవరు పట్టించుకునే వారు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం - మీ చేతుల్లోనే తీర్పు

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే.. - పేదల శ్రేయస్సుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అలుపెరుగని పోరాటంబండారి శంకర్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):రాజేంద్రనగర్ ప్రజలు కాంగ్రెస్,బిజెపి పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దు,బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి శంకర్ ప్రజలను కోరారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శివరాంపల్లి తదితర బస్తీలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ.. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బండారి శంకర్ మాట్లాడుతూ...ప్రజల ఆశయాలు.. ఆకాంక్షలు నెరవేర్చేది భారాస ప్రభుత్వంతొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తట్టుకోలేపోతున్నాయన్నారు.కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యమని,భారాసతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమన్నారు.వచ్చే ఐదేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇల్లు, ఉద్యోగం కల్పిస్తానన్నారు.ప్రజలను వంచించిన కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేది భారాస పార్టీ అని, మూడోసారి కేసీఆర్‌కు అధికారమిస్తే ప్రకటించిన హామీలన్నీ నెరవేరుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే దొంగల రాజ్యం వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీక ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ మూడోసారి తప్పకుండా అధికారంలోకి వస్తుందని,అమలు చేసిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని బండారి శంకర్ దీమా వ్యక్తం చేశారు.గత పాలనలో కరెంట్ కష్టాలు, వలసలు, పింఛను కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, సీఎం కేసీఆర్ పాలనలో ఎంత మార్పు వచ్చిందో అర్థమవుతుందన్నారు.రైతులకు రైతుబంధును దశలవారీగా రూ.16 వేలు ఇవ్వడం జరుగుతుందని, కౌలు రైతులకు కేసీఆర్ బీమా ఇస్తామన్నారు. సిలిండర్ ధరలు కేంద్ర ప్రభుత్వమే తగ్గించాలని, పెరగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రూ.400లకే సిలిండర్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాదూరి ప్రభాకర్ రెడ్డి,బద్దం శ్రీధర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శీను, పడమటి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

-మంచి రెడ్డి హయాంలో అభివృద్ధి శూన్యం -సీఎం ఫాంహౌస్ కే పరిమితం

-కాంగ్రెస్ మాట ఇస్తేతప్పదు -మల్ రెడ్డి రంగా రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలి: తీన్మార్ మల్లన్న





యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 25):తెలంగాణరాష్ట్ర అభివృాఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్క యాంజల్ కూడలిలో మున్సి పల్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలోకార్నర్ మీటింగ్ నిర్వహించారు. దేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి రంగారెడ్డి, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేసీఆర్ మాయమాటలకు మోసపోవద్దని, భవిష్యత్తరాలకు ఉపయోగపడే నాయకుడిని ఎన్నుకోవాలనిఓటర్లను కోరారు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ రాక్షస పాలన కొనసాగిస్తుందని, కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పరిమితం చేసి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తా అని నిరుద్యోగుల మోసం చేసిందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, రాష్ట్రంలో దళితుడినే ముఖ్యమంత్రి చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పిన కెసిఆర్ ను గద్దతించాలని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంన్ని అన్ని విధాలుగా మంచి చేస్తాన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలను పూర్తిగా ముంచిండు అని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములన్నీ అమ్మి తన ఖజానాలో వేసుకున్నాడని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నవుడే సంక్షేమ పథకాలు అందించమన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే తప్పకుండా అమలు చేస్తదిని,కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తొలి ఎడాదిలోనే 2 లక్షల ఉద్యోగులు ఇస్తాం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలు అయిపోయాయి అని విజయోత్సవ సభలే మిగిలి ఉన్నాయ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ మల్ రెడ్డి రాం రెడ్డి, తుర్కమజాల్ మున్సిపాలిటి చైర్ పర్సన్ లు మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, చెవుల స్వప్న, కొత్త హార్దిక, కప్పరి స్రవంతి ,వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, టి.పి.సి.సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోషికే ఐలయ్య, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్, కౌన్సిలర్లు లక్ష్మణ్ గుండ భాగ్యమ్మ, కుంట ఉదయశ్రీ, మేతరి అనురాధ దర్శన్,కంబాలపల్లి ధనరాజ్, బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు తాడిచెట్టు అశోక్ గౌడ్ , కొత్త కురుమ కుమార్ , సిపిఐ నాయకులు అందోజు రవీందచ్రారి, యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య గౌడ్, శివ, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వాహనము బోల్తాపడి ఇద్దరు మృతి





మొయినాబాద్ మేజర్ న్యూస్.. డ్రైవర్ అతివేగం అజాగ్రత్తతో తుఫాను వాహనం నడపడం వల్ల మూలమలువు దగ్గర అదుపుతప్పి వాహన బోల్తా పడి డ్రైవర్తో పాటు మరో వ్యక్తి మృాఎతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల్ దామర్చాడు గ్రామానికి చెందిన చెట్టుకింది రమేష్ (35) డ్రైవర్ గా పని చేస్తున్నాడు అదే గ్రామానికి చెందిన బోయ లక్ష్మయ్య (65) మరో ఆరు మంది తుఫాన్ వాహనంలో శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ కు బయలుదేరారు సుమారు ఉదయం ఏడు గంటల సమయంలో హైదరాబాద్ టు బీజాపూర్ జాతీయ రహదారిపై మండల పరిధిలోని అజీజ్ నగర్ చౌరస్తా సమీపంలోని మూలమలువు దగ్గర వాహనం అతివేగంతో వచ్చి అదుపుతప్పి బోల్తా పడింది రమేష్ డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి లక్ష్మయ్య తీవ్ర గాయాలై అక్కడే మృాఎతి చెందారు ఆరు మందికి గాయాలయ్యాయి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలైన వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాలి మృాఎతుల వివరాలు సేకరించి మృాఎతదేహాలను పోస్టుమార్టం నిమిత్తము చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# పేదలకు భరోసా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు

కెసిఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్25):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేదలకు భరోసాగా ఆరు గ్యారెంటీ పథకాలు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్. శనివారం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో ప్రజలకు మద్దతుగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న కే లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సంపంగి రాజు, దాసరి నరసింహ, రాజు, రమేష్, పల్లపు విజయ్ కుమార్, బోదాసు రాజు, ఆళ్లకుంట కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో సబితమ్మకే మహిళల మద్దతు

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ మహిళలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్25):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో సబితమ్మకే ప్రజల మద్దతు తెలుపుతున్నారని అన్నారు బీఆర్ఎస్ మహిళలు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో శనివారం ఎన్నికల్లో భాగంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు బిఆర్ఎస్ మహిళ కార్యకర్తలు.మహేశ్వరం నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డికే శ్రీరామ కాలనీలోని మహిళలు మద్దతు తెలుపుతున్నారని,ప్రచారంలో అనూహ్య స్పందన లభిస్తుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి ఒకరికి గాయాలు



మొయినాబాద్ మేజర్ న్యూస్... గుర్తుతెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో ఒకరు మృాఎతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ కు చెందిన మహమ్మద్ గౌస్ (46) అతని స్నేహితుడు అబ్దుల్ రహీం తో కలిసి ఏపీ 28 డి డి 0713 నంబర్ గల బైకుపై అర్థరాత్రి 12 గంటల 30 నిమిషాలకు చేవెళ్ల నుండి మొయినాబాద్ కు వస్తుండగా మొయినాబాద్ సమీపంలోని కిరణ్ వెయిట్ బ్రిడ్జ దగ్గరకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది దాంతో మహమ్మద్ గౌస్ అక్కడికక్కడే మృాఎతిచెందగా అతని స్నేహితుడు తీవ్ర గాయాల పాలయ్యాడు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలపాలైన అబ్దుల్ రహీం ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు మహ్మద్ గౌస్ వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు మృాఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు మహ్మద్ గౌస్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.